VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd No. 203

విశాలాంధ్ర

దిన పత్రిక 16 పైసలు

చందా వివరాలు

	సాధారణంగా	పోస్టుద్వారా
నెలకు	రు. 4-88	రు. 5-20
3 నెలలకు	14-60	15-60
6 నెలలకు	29-20	31-20
సంవత్సరమునకు	58-40	62-40

ఆదివారం సంచిక 18 పైసలు

పంపుటి 23 సంచిక 219 | విజయవాడ 6-11-73 మంగళవారం | 4 పేజీలు 16 పైసలు

704272

సోవియట్ నౌకలో పాకిస్తానీల తరలింపు ప్రారంభం

ఢాకా, నవంబరు 5

బంగ్లాదేశ్ లోని 916 మంది పాకిస్తానీలతో సోవియట్ నౌక "బ్రియాన్స్క్" నేటి ఉదయం చిట్టగాంగ్ రేవునుండి కరాచీ బయలుదేరింది.

షటూన్త్రపథకానికికాంగ్రెస్‌వాదులవిస్తృతసమావేశంఆమోదం

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేంద్రం ప్రత్యేక సాయం చేస్తుందని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ శర్మ హామీ

హైదరాబాద్, నవంబరు 5

కాంగ్రెస్‌వాదుల విస్తృత సమావేశం నేటి సాయంత్రం షట్యూన్త్ర పథకాన్ని పూర్తి మెజారిటీతో ఆమోదించింది.

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి గాను కేంద్రం రాష్ట్రానికి ప్రత్యేకసహాయం అందచేస్తుందని సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ శర్మ హామీ ఇచ్చారు.

షట్యూన్త్ర పథకాన్ని ఆమోదిస్తూ సమావేశంలో ప్రవేశపెట్టిన తీర్మానానికి వ్యతిరేకంగా నలుగురు మాత్రమే ఓటుచేశారని ఎ. ఐ. సి. సి ప్రధాన కార్యదర్శి శ్రీమతి చంద్రశేఖర్ విలేకరులతో అన్నారు.

కాంగ్రెస్‌వాదుల విస్తృత సమావేశానికి మొత్తం 214 మందికిగాను 207 మంది శాసన సభ్యులు, 65 మందికిగాను 60 మంది శాసన మండలి సభ్యులు, 23 మందికిగాను 19 మంది జిల్లా కాంగ్రెస్‌కమిటీల అధ్యక్షులు, 21 మంది జిల్లా పరిషద్ అధ్యక్షులు, 37 మంది పార్లమెంటు సభ్యులు హాజరయ్యారు.

సమావేశం సాయంకాలం 5 గంటలకు ప్రారంభమై సరిగ్గా 15 నిముషాల్లోనే ముగిసింది.

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ శంకర్ దయాళ్ శర్మ సమావేశానికి అధ్యక్షత వహించారు.

కేంద్ర హోం వ్యవహారాల స్టేట్‌మంత్రి శ్రీ వంత్, కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శ్రీమతి చంద్రశేఖర్‌లుకూడా సమావేశానికి హాజరయ్యారు.

ప్రజలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు అందరుకూడా పరిస్థితికి అనుగుణంగా వ్యవహరించినందుకు సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ శర్మ హర్షం వెలిబుచ్చారని శ్రీమతి చంద్రశేఖరం విలేకరులతో అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రజల సంక్షేమంకోసం ఎ. ఐ. సి. సి. కృషి చేస్తుందని ఆయన సమావేశంలో హామీ ఇచ్చారు.

స్వార్థప్రయోజనాలకు వ్యక్తి చెప్పినే కాంగ్రెస్‌వాదులు ప్రజల క్షేమంకోసం కృషి చేయడం సాధ్యపడ గలదని అన్నారు.

కేంద్ర,రాష్ట్రనాయకులుకలిసినమైత్రితో షట్యూన్త్ర పథకాన్ని రూపొందించారని మొత్తం ఆంధ్రప్రదేశ్ ప్రజల సంక్షేమానికి ముఖ్యంగా వెనుకబడిన ప్రజల, ప్రాంతాల సంక్షేమానికి తామంతా కలిసి కట్టుగా కృషి చేయాలని శ్రీ శర్మ విజ్ఞప్తి చేసినట్లు ఆమె తెలిపారు.

రాష్ట్ర వ్యవహారాలలో కేంద్రంకూడా వెనుకబడిన ప్రజల, ప్రాంతాల అభివృద్ధికి దర్యాప్తు తీసుకుంటుందని, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేంద్రం రాష్ట్రానికి ప్రత్యేక సాయం అందజేస్తుందని ఆయన హామీ యిచ్చారు.

శ్రీ శర్మ తన ప్రసంగాన్ని ముగించి "మాట్లాడదల్చుకున్నవారు చేతులెత్తవచ్చునని" అనగానే శ్రీయుతులు ఎన్. కృష్ణ, జె. జగన్నాథరావు (ఎం.ఎల్.ఏ.లు) రాజా రామేశ్వరరావు (ఎం.పి) దేశిరెడ్డి మాట్లాడడానికి లేచారు.

వారికి మాట్లాడడానికి అనుమతి ఇవ్వవలసిందిగా సమావేశాన్ని కోరగా, సభ్యులు వారిని మాట్లాడడానికి అనుమతిందలేదు.

తర్వాత షట్యూన్త్ర పథకాన్ని ఆమోదిస్తున్న తీర్మానాన్ని శ్రీ శర్మ ప్రతిపాదించగా పై నలుగురు తప్ప సభ్యులందరూ తీర్మానాన్ని బలపరచారు.

350 మంది హాజరు

హైదరాబాదు, నవంబరు 5

సాయంత్రం నాలుగు గంటలకు గాంధీ భవన్‌లో జరిగే కాంగ్రెసు వాదుల విస్తృత సమావేశానికి మొత్తం 350 మంది హాజరవుతారు.

హాజరయ్యే వారిలో 212 మంది శాసన సభ్యులు, 66 మంది శాసనమండలి సభ్యులు, 21 మంది డి.సి.సి.ల అధ్యక్షులు, 21 మంది డి.సి.సి.ల కార్యదర్శులు, 21 జిల్లా పరిషద్ చైర్మన్‌లు, దాదాపు 40 మంది ఎం. పి.లు వుంటారు.

సమావేశానికి ఏర్పాట్లు జరిగాయి. ఆహ్వానితులు మినహా మిగతా వారెవరూ సమావేశంలో పాల్గొనకుండా సిటీ పోలీసులు గట్టి బందోబస్తు యేర్పాటు చేశారు. ఆ పోస్టునిత్తంలో యెక్కువమంది విన్నానే వచ్చారు. కొద్ది మంది యం. పి లు మాత్రం యీ రోజు వస్తున్నారు.

సమావేశంలో కేంద్ర మంత్రులు శ్రీయుతులు రఘూపయ్య, కె. యల్. రావు, రఘువాదరెడ్డి, జి. వెంకటస్వామి పాల్గొంటారు.

ప్రత్యేక తెలంగాణా కాంగ్రెసు ఫోరం సభ్యుల నిర్ణయం

సమావేశానికి హాజరు కావాలని ప్రత్యేక తెలంగాణా కాంగ్రెసుపోరానికి చెందిన 14 మంది శాసనసభ్యులు, 7గురు పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు నిర్ణయించుకున్నారు.

సమావేశంలో ఏ విధంగా వ్యవహరించాలనే సమస్యపై శ్రీ చెన్నారెడ్డితో వీరు చర్చలు జరిపారు.

షట్యూన్త్ర పథకాన్ని ధృవీకరించేందుకు ఉద్దేశించబడిన సమావేశంలో ఎటువంటి అడ్డంకులు స్పష్టంకాకుండా వీరు నిర్ణయించుకున్నారు.

ఇదిలోగతం

"ఏం ఫేషన్లో యేమిటో! చిన్నప్పుడు మేం వాడి వదిలేసిన చోద్యాలన్నీ యిప్పుడు మరల ఫేషన్‌లు !!"

ఆంధ్ర కాంగ్రెస్ కార్యాచరణ కమిటీ వ్యతిరేకత

పి. వి. నాయకత్వం కొనసాగింపుపట్ల

హైదరాబాదు నవంబరు 5

నేడిక్కడ సమావేశమైన ఆంధ్ర కాంగ్రెస్ కార్యాచరణ కమిటీ సభ్యులు మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు కాంగ్రెస్ లెజిస్లేచరు పార్టీ నాయకుడుగా కొనసాగడాన్ని వ్యతిరేకించారు.

షట్యూన్త్ర పథకాన్ని ధృవీకరించేందుకు కాంగ్రెస్ వాదుల విస్తృత సమావేశం నేటి సాయంత్రం ప్రారంభం కావడానికి గంట ముందు కార్యాచరణ కమిటీ సమావేశమై పై మేరకు ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

తీర్మానం కొత్తనాయకుని ఎన్నుకొనే బాధ్యతను ప్రధానికి వదలివేసినట్లుతెలుస్తున్నదని పి. టి. ఐ. విలేకరి రాస్తున్నారు.

షట్యూన్త్ర పథకాన్ని సమర్థవంతంగా అమలు పరచాలంటే నాయకత్వంలో మార్పు వుండాలని సమావేశం అభిప్రాయపడినట్లు మాజీ మంత్రి శ్రీ కృష్ణమూర్తినాయుడు విలేకరులకు తెలిపారు. శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన నేటి సమావేశానికి 85 మంది శాసన సభ్యులు, 25 మంది శాసన మండలి సభ్యులు, 11 మంది జిల్లా పరిషద్ అధ్యక్షులు, హాజరయ్యారని ఆయన చెప్పారు.

ఆంధ్రకాంగ్రెస్ కార్యాచరణ కమిటీ నిన్నకూడా సమావేశమైంది.

ఆంధ్రప్రదేశ్‌ను విభజించాలట్ట

రాజోట్, నవంబరు 4

ఆంధ్రప్రదేశ్‌ను ఆంధ్ర, తెలంగాణాలుగా విభజించాలని, విభజన ఉభయ ప్రాంతాల ప్రజల ప్రయోజనాలకు మంచిదని జన సంఘం నేడు చెప్పుకుంది.

ఆంధ్రప్రదేశ్‌పై పార్లమెంటరీ కార్యవర్గం నేడిక్కడ ఆమోదించిన ఒక తీర్మానంలో, షట్యూన్త్రపథకం ఉద్రిక్తతల, అనిశ్చిత పరిస్థితి కొనసాగింపుకు దోహదం చేస్తుందని పేర్కొంది.

మత్తయ్ అలగన్ తిరిగి డి. ఎం. కె. లో చేరిక

మద్రాసు, నవంబరు 5

అన్నా డి. ఎం. కె. లెజిస్లేచర్ పార్టీ మాజీ ఉపనాయకుడు శ్రీ మత్తయ్‌అలగన్ నేడు తిరిగి డి ఎం. కె. పార్టీలో చేరిపోయారు. ఆయన ఇటీవలనే ఎ.డి.ఎం.కె.కు రాజీనామా ఇచ్చారు.

తాజావార్త

కలకత్తా, నవంబరు 5

కొండీ ఆరేబియాలో నూనె సరఫరా విషయంలో ఆంక్షలు విధించబడిన దేశాలనుండి ఖరగ్ మినహాయింపబడినట్లు కేంద్ర పెట్రోలియం రసాయనాల మంత్రి శ్రీ డి. కె. బరువా తెలియచేశారు.

ఈ నెలాఖరులోగా ప్రాతినిధ్య ప్రభుత్వం

హైదరాబాదులో కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ శర్మ ప్రకటన

హైదరాబాద్, నవంబరు 5

ఆంధ్రప్రదేశ్ లో ప్రాతినిధ్య ప్రభుత్వం యీ నెలలోనే సాధ్యమయినంత త్వరలో పునరుద్ధరింపబడుతుందని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ శంకర్ దయాళ్ శర్మ నేడిక్కడ అన్నారు.

ఢిల్లీ నుండి వచ్చిన వెంటనే విలేకరులతో మాట్లాడుతూ తన ప్రస్తుత హైదరాబాద్ పర్యటనకు నాయకత్వ సమస్యతో సంబంధం లేదని అన్నారు. "నా పర్యటనకు పరిమిత ప్రయోజనమే వున్నది. షట్యూన్త్ర పథకాన్ని ధృవీకరించే లెజిస్లేచర్ల, యం. పి.లు, డి. సి. సి. అధ్యక్షుల, జిల్లా పరిషద్ చైర్మన్‌ల సమావేశంలో పాల్గొనటం మినహా ప్రత్యేక కార్యక్రమేమీ లేదు" అని అన్నారు.

ఈరోజు సమావేశానికి ఆహ్వానితులు కాని కాంగ్రెసు ఉన్నతాధికార కమిటీ సభ్యులలో సహా ఏ కాంగ్రెసువాదినైనా కలుసుకునేందుకు, అలాగ లేదనైతిన ఏఅంశంపైన అయినా చర్చించేందుకు సిద్ధమేనని శ్రీ శర్మ అన్నారు. అయితే తనకు కాస్తగా నాయకత్వసమస్యను లేవనెత్తబోనని స్పష్టం చేశారు.

విలేకరుల ప్రశ్నలకు సమాధానమిస్తూ ఉత్తరప్రదేశ్ లేక ఆంధ్రప్రదేశ్ లేక మరే రాష్ట్రానికి సంబంధించి అయినా నాయకత్వానికి కాంగ్రెసు అధిష్టానవర్గం అభ్యర్థి అంటూ ఎవరూ లేరని అన్నారు. నాయకుడిని ఎన్నుకోవటం లెజిస్లేచర్ పార్టీ ప్రజాతంత్ర హక్కు అని పేర్కొన్నారు.

కేంద్ర హోంశాఖ స్టేట్‌మంత్రి శ్రీ కె. సి వంత్, ఎ. ఐ. సి సి ప్రధాన కార్యదర్శి శ్రీమతి మరకతం చంద్రశేఖర్ కూడా శ్రీ శర్మతోపాటే వచ్చారు.

హైదరాబాద్‌లోవుండే కాలంలో నాయకత్వ సమస్యపై ఏకాభిప్రాయాన్ని పేర్కొన్నారా అని ప్రశ్నించగా షట్యూన్త్రపథకం ధృవీకరణకే తన వర్యటన పరిమితమయి వుంటుందని పునరుద్ఘాటించారు.

ఈ సమస్యపై విలేకరులు వేసిన మరికొన్ని ప్రశ్నలకు సమాధానమిస్తూ ఒక సమయంలో ఒకే సమస్యను పరిష్కరించాలని తాము భావిస్తామని, అందువల్ల ప్రస్తుతం అది షట్యూన్త్ర పథకం ధృవీకరణకే పరిమితమయి వుంటుందని అన్నారు.

కాంగ్రెసు వాదులు షట్యూన్త్ర పథకం పట్ల అనుమానాలు వ్యక్తం చేసినందువల్లే యీ విధంగా చేస్తున్నారా అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ "లేదు" "లేదు" అని అన్నారు.

ప్రస్తుత కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకుడు శ్రీ పి. వి నరసింహారావు రాజీనామా చేయనప్పుడు నాయకత్వ సమస్యపై అసలు చర్చలు ఎందుకు జరగాలని ఒక విలేకరి ప్రశ్నించగా నాయకత్వ సమస్యపై నేనేమైనా చెప్పానా అంటూ శ్రీ శర్మ ఎదురు ప్రశ్న వేశారు. మీరే నాకు ఆ ప్రశ్న వేశారు. నాకది చాల సులభమయిన సమస్య. వాస్తవానికి నాయకత్వానికి సంబంధించి నాకసలు సమస్యే లేదు

"అన్ని సమస్యలు సామరస్యంగా పరిష్కరించబడితాయి. నేనెన్నో దూయిదే చెప్తున్నాను. ఆంధ్రప్రదేశ్ ప్రజల భావాలకు అనుగుణంగానే అన్నీ పరిష్కరింపబడతాయి. నా మంత్రం ప్రజాతంత్ర పద్ధతి. అది ఎప్పుడు సరయినదనే రుజువు చేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రజలు మాతో నిలబడ్డారు అందువల్ల వారి ప్రయోజనాలకు విరుద్ధంగా ఏమీ చెయ్యం. అది మా నైతిక దార్యత" అని అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెసు ప్రభుత్వం ఏర్పడడం భాయమయినప్పుడు నాయకత్వ సమస్య పార్టీ అంతరంగిక వ్యవహారం మాత్రమేనని అన్నారు.

నాయకత్వ సమస్యపై చర్చలు ఎప్పుడు ప్రారంభించారనే సమస్యే నిర్ణయించ లేదన్నారు. అయితే ఢిల్లీలో రాష్ట్రకాంగ్రెసు నాయకులు తనను కలుసుకుంటూనేవున్నారని తెలిపారు.

కాంగ్రెసు కార్యాచరణ సమితి రద్దు సమస్య

ప్రత్యేక ఆంధ్ర ఉద్యమం నడిపిన శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నాయకత్వాన గల ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు కార్యాచరణ సమితిని రద్దు చేయవలసిందిగా కోరుతారా? అని విలేకరులు ప్రశ్నించారు.

"ఇప్పుడు వారు షట్యూన్త్ర పథకాన్ని ఆమోదించారు. ఆ పథకాన్ని ధృవీకరించి నివ్వండి. అప్పుడు నేను వారితో మాట్లాడతాను. ఒక్కొక్క అడుగునేసి ముందుకు వెళ్లాలి. షట్యూన్త్ర పథకాన్ని ధృవీకరించిన వెంటనే తర్వాత తర్క (కార్యాచరణ సమితిని రద్దుచేయటం) పరిశీలించబడుతుంది.

"నేను పనిచేసే పద్ధతిని మీరు చూస్తున్నారు. ఒకసారి ఒకేపని చేశాను. మొదట షట్యూన్త్ర పథకం ధృవీకరించి చేయకో నివ్వండి"

రాజీనామా సమస్య

షట్యూన్త్ర పథకాన్ని ఆమోదించడంతో నేర్పాటువాదులు రాజీనామాలు రద్దు అవుతాయన్న ప్రశ్నకు సమాధానమిస్తూ ఆ సమస్య దాని కాలంగా వున్నదని కాంగ్రెసు అధ్యక్షులు చెప్పారు. ప్రస్తుతం ఆ సమస్యతన ముందు లేదని, అసమస్య ముగిసినట్లే నని అన్నారు.

ప్రశ్న: మీరు చెప్పిన దానినిబట్టి రాజీనామాలు ఉపసంహరించుకోబడ్డాయని అర్థం చేసుకోవచ్చునా?

సమాధానం: దానిని మీ యిష్టం వచ్చినట్లు అర్థంచేసుకోవచ్చు. నేను మాత్రం రాజీనామా సమస్య నా ముందులేదని మాత్రమే చెప్పగలను.

షట్యూన్త్ర పథకాన్ని కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ చేతనే ధృవీకరింపజేయాలని మేడమ ఇందిరాగాంధీ అన్న ప్రశ్నకు అక్కడే వున్న మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు సమాధానమిస్తూ అటువంటి అభిప్రాయం ఎప్పుడూ లేదని అన్నారు.

తర్వాత శ్రీ శర్మ మాట్లాడుతూ డి సి.సి. అధ్యక్షుల, జిల్లాపరిషద్ చైర్మన్‌ల ముఖ్యమయిన కాంగ్రెసువాదులని అన్నారు. ధృవీకరణలో ముఖ్యమయిన కాంగ్రెసువాదు లందరు పాల్గొనాలని భావించినందువల్ల, యీ రోజు సమావేశానికి వారినికూడ ఆహ్వానించటం జరిగిందన్నారు.

రాష్ట్ర కాంగ్రెసు కమిటీ పునరుద్ధరణ

ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ పునరుద్ధరణ సమస్యను ప్రస్తావిస్తూ ప్రాతినిధ్య ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రస్తుతం వున్న ఉన్నతాధికార కమిటీ స్థానంలో ఆడ్‌హాక్ కాంగ్రెసు కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు.

ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ఎన్నికలకు కొంత వ్యవధి పడుతుందన్నారు.

పంప్రతింపులు ప్రారంభం

హైదరాబాద్, నవంబరు 5

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ శంకర్‌దయాళ్ శర్మ, హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ కె సి. వంత్‌లు యీ రోజు ఉదయం ఇక్కడకు వచ్చిన వెంటనే రాష్ట్ర కాంగ్రెసు నాయకులతో సంప్రతింపులు ప్రారంభించారు.

శ్రీ శంకర్‌దయాళ్‌శర్మ దిల్‌కుష్ గెస్టు హౌస్‌లోను, శ్రీ వంత్ రాజభవన్‌లోను రాష్ట్రకాంగ్రెసునాయకులను కలుసుకున్నారు. శ్రీ వంత్‌ను మొదట శ్రీ చెన్నారెడ్డి కలుసుకొని చర్చలు జరిపారు.

విడివిడిగా కేంద్ర నాయకులను కలుసుకుని చర్చలు జరిపిన వారిలో మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, స్వీకరుడు పిడతల రంగారెడ్డి, మాజీమంత్రి నూకల రామచంద్రారెడ్డి, ఆంధ్ర కాంగ్రెసు కార్యాచరణ సమితి నాయకులు బి. వి సుబ్బారెడ్డి, మునిస్వామి, పాగి సూర్యనారాయణరాజు ప్రభృతులు వున్నారు.

అక్టోబర్ 22తీర్మానంఅమలు కాకుంటే తీవ్రపరిణామాలు

—ఈ జిప్టు హెచ్చరిక

కైరో, నవంబరు 5

"అక్టోబర్ 22 రేఖలకు ఉపసంహరణ తక్షణమే జరగాల్సిఉంది. భద్రతా సంఘ తీర్మానం అమలు జరపకపోవడంవల్ల తీవ్ర పరిస్థితి వస్తుంది. దాని ఫలితాలు ఈ ప్రాంతాలలోని శాంతికి తిరిగి తీవ్రమైన మచ్చుతాయి" అని ఈజిప్టు ప్రభుత్వ ప్రతినిధి అహ్మద్ అనిస్ చెప్పాడు.

నిన్న ఇక్కడి పత్రికా గోష్ఠిలో ఆయన మాట్లాడాడు.

తిరిగి యుద్ధం జరుగుతుందని భావిస్తున్నారా? అని ప్రశ్నించగా "కాల్పుల విరమణ ఉల్లంఘనలు జరుగుతూంటే చేతులు కట్టుకుని కూచోలేము" అన్నాడు.

రెండు కాల్పుల విరమణల మధ్య ఇజ్రాయిల్ దాడా భూభాగాన్ని ఆక్రమించింది. అయితే అక్టోబర్ 22 రేఖలు ఎక్కడున్నాయో ఎవరికీ తెలియదని ఇజ్రాయిల్ వాదిస్తోంది. యుద్ధ విరమణను ఏ దుడగలు చేయకపోతే ఉపసంహరణ జరగబోదని వక్కాణిస్తుంది.

ఇలా ఉండగా వాషింగ్టన్‌లో విదేశాంగ మంత్రి కిసింగర్‌తో ఇజ్రాయిల్ ప్రధాని శ్రీమతి గోల్డా మీర్ రహస్య చర్చలు ముగిశాయి. ఈజిప్టు విదేశాంగ మంత్రి ఫామీతో కూడా కిసింగర్ చర్చించారు. గోల్డామీర్‌పై వాషింగ్టన్ వత్తిడి తెస్తోందని టెల్‌అవీవ్‌లోని రెండు ప్రముఖ పత్రికలు వ్యాఖ్యానించాయి. గోల్డామీర్ ప్రభుత్వాన్ని పునర్వ్యవస్థీకరించి, దాని రాజకీయ పునాదిని విస్తరించాలని ఒక వ్యాఖ్యాత సలహా ఇచ్చాడు.

కాల్పుల విరమణను భగ్నం చేయడానికి ఇజ్రాయిల్ నిరాధారమైన ఆరోపణలను ఈజిప్టుపై చేస్తోందని విదేశాంగ మంత్రి ఫామీకి కైరో నుండి సందేశం వెళ్ళింది. బదారవలో ఈ విషయం ప్రస్తావించటం జరిగిందిగా కోరింది.

సిరియా పునరుద్ఘాటన

డమాస్కస్, నవంబరు 5

జెనీవా ఒప్పందాల అమలును ఇజ్రాయిల్ ప్రారంభించిన వెంటనే తాము యుద్ధవిరమణకు తమ సమర్పించగలమని సిరియా నిన్న అంతర్జాతీయ రెడ్‌క్రాస్‌కు స్పష్టంచేసింది.

ఈజిప్టు,సిరియాలకు చెందిన 7,450 మంది యుద్ధఖైదీలు తాము ఇజ్రాయిల్ రెడ్‌క్రాస్‌కు అందజేసింది. ఇందులో "కొన్ని వందల" పేర్ల మాత్రం లేవని చెప్పింది. ఈజిప్టు, సిరియాలు తమ ఖైదీలు తాము ఇవ్వలేదని ఆరోపించింది.

పశ్చిమాసియాలో ఈజిప్టు కాల్పుల విరమణను ఉల్లంఘిస్తోందని నిన్న 24 గంటలలోపలనేమూడుసార్లు ఇజ్రాయిల్ బదారవకు ఫిర్యాదు చేసింది

గోలాన్ పర్వత శ్రేణుల్లో సిరియా దళాలపై దాడి సందర్భంగా యూనిఫారంలో ఉన్న ఏడుగురు రష్యన్ సైనికులను ఇజ్రాయిల్ పట్టుకున్నదని లండన్ పత్రిక చేసిన ఆరోపణను టెల్‌అవీవ్‌లో ఇజ్రాయిల్ ప్రతినిధి పూర్తిగా తిరస్కరించారు.

డయాన్ ప్రకటన

టెల్‌అవీవ్, నవంబర్ 5

"యుద్ధం మళ్ళీ మొదలవుతుందని అన్ని

మిగతా 3 వ పేజీలో

అరబ్బాఎబన్ రుమేనియా రాక

బుఖారెస్ట్, నవంబర్ 5

ఇజ్రాయిల్ విదేశాంగ మంత్రి అబ్బాఎబన్ హఠాత్తుగా నేటి ఉదయం ఇక్కడికి వచ్చాడు.

రుమేనియా విదేశాంగ మంత్రి డార్జి మక వెస్కూ ఆయనకు స్వాగతం పలికారు.

ఎన్.ఎ.పి.నాయకుడి కుటుంబం అరెస్ట్

న్యూఢిల్లీ, నవంబర్ 5

పెషావరుపద్ద గ్రామంలో నేషనల్ అవామీపార్టీ ప్రముఖనాయకుడు అజ్మల్ ఖటక్ కుటుంబంలో పిల్లలూ ఆడవాళ్ళతో అందరినీ అరెస్టు చేశారని కాబూల్ రేడియో వెల్లడించింది.

"అరెస్టులను ముందుగా అక్కడి ప్రజలను బెదిరించేందుకు 10 లారీలలో వచ్చిన పాక్ సైనికులు ఆ గ్రామాన్ని చుట్టుముట్టారు" అని రేడియో చెప్పింది.

కిరోసిన్, పెట్రోల్ ధరల పెంపుదలకు ఖండన

శ్రీ యుతులు పిల్లలమర్రి, సి హెచ్. రాజేశ్వరరావుల సంయుక్త ప్రకటన

హైదరాబాద్, నవంబరు 5

ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు, కార్యదర్శి శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు నేడొక ప్రకటనలో పెట్రోలియం ఉత్పత్తుల ధరలను పెంచటం ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయాన్ని ఖండించారు.

పెట్రోల్, కిరోసిన్, తదితర పెట్రోలియం ఉత్పత్తుల ధరల పెరుగుదలవల్ల మధ్యతరగతి ప్రజల, పేదలముఖ్యంగా వ్యవసాయ కార్మికుల వ్యవస్థ క్రుంగిపోతుందని ప్రభుత్వం ఇలా వాటి ధరలను విపరీతంగా పెంచడం ముందు చూపులేని, అనవసరమైన, ప్రజా వ్యతిరేకమైన చర్య అని వారు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రస్తుత పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం విదేశ సూనె కంపెనీలను డారియం చేయడానికి బదులు సామాన్య మానవునిపైమరింత భారాన్ని మోపడానికి నిర్ణయించిం గర్హనీయమని పేర్కొన్నారు.

సామాన్య ప్రజలపై పరింత భారాన్ని మోపిన చర్యను బండిచ్చా పెంచిన రెట్లను వెంటనే తగ్గించవలసిందిగా వారు డిమాండ్ చేశారు.

ప్రభుత్వ చర్యపట్ల రైతులంతా తీవ్ర నిరసన వ్యక్తం చేయాలని వారు పిలుపు ఇచ్చారు.

నగర కమ్యూనిస్టు సమితి ఖండన

హైదరాబాద్, నవంబర్ 5

నేడిక్కడ సమావేశమైన హైదరాబాద్ నగర కమ్యూనిస్టు పార్టీ, కిరోసిన్ ధరల పెంపుదలను గట్టిగా ఖండించింది

నగరంలోని పార్టీశాఖ కార్యదర్శులు కూడా సమావేశానికి హాజరయ్యారు.

పీటి ధరల పెంపకం ప్రభావం యితర వస్తువుల ధరలపైకూడా ఉంటుందని సమావేశం తెలిపింది.

శ్రీమతి ప్రమీలమహేంద్ర సమావేశానికి అధ్యక్షత వహించారు.

బెదిరింపులు, వత్తిడి చేస్తున్న విదేశీ సూనెకంపెనీలను తక్షణమే జాతీయం చేయాలని ఈ వస్తువుల పంపిణీకిరేషనింగ్ ప్రవేశపెట్టాలని, పీటిపై విధించిన ఎక్సైజ్ డ్యూటీలను, ఇతరం పెంచిన ధరలను రద్దు చేయాలని సమావేశం డిమాండ్ చేసింది.

పెట్రోలియం ఉత్పత్తుల ధరల పెంపుదల పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేయవలసిందిగా సమావేశం సామాన్య ప్రజానీకానికి విజ్ఞప్తి చేసింది.

తూర్పుగోదావరి జిల్లా రైతు మహాసభ

మండపేటలో ఈనెల 8 న

తూర్పుగోదావరిజిల్లా 6 వ రైతు మహాసభ మండపేటలో ఈనెలకావలేటి మధ్యాహ్నం 3గంటలనుండి ప్రారంభమౌతుంది. 9 వ తేదీకూడ జరుగుతుంది.

ఈ మహాసభలో ప్రముఖ రైతు నాయకులు శ్రీయుతులు వై. వి. కృష్ణారావు, పి. హెచ్. రాజేశ్వరరావు, కోమగుండి గోవిందరావు మున్నగువారు పాల్గొంటారు.

బెంగాల్‌లో 2½ లక్షల మంది జూట్ కార్మికుల నిరసన సమ్మె

కలకత్తా, నవంబరు 5

పశ్చిమ బెంగాల్‌లోని 63 జూట్ మిల్లులలోని 250,000 మంది కార్మికులు తమ కోర్కెల సాధనకై నేడు ఒక రోజు నిరసనసమ్మె జరిపారు.

సమ్మెకు ఎ. ఐ. టి. యు. సి, ఐ.ఎన్.టి. యు. సి., సి. ఐ టి. యు, యు. టి. యు సి లు సంయుక్తంగా పిలుపు ఇచ్చాయి. సమ్మె నూటికి నూరుపాళ్ళు విజయవంతమయిందని యూనియన్ల ప్రతినిధి తెలిపారు.

ముడిజనుముధరమరుగుగు రు.75-80లు నిర్ణయించాలని, మొత్తం జూట్ పరిశ్రమను మొత్తం ఎగుమతులను, ముడిజనుము కొనుగోలును డారియం చేయాలని కార్మికులు కోరుతున్నారు. కార్మికులు మొత్తం 14 కోర్కెలను పరిష్కరించాలని డిమాండు చేస్తున్నారు.

ఆక్రమిత కాశ్మీర్‌కు భుట్టో రాక

న్యూఢిల్లీ, నవంబరు 5

ఆక్రమిత కాశ్మీర్‌లో 5 రోజులపాటు పర్యటించేందుకు ప్రధాని భుట్టో నేడు ముజఫరాబాద్ వచ్చారని పాక్ రేడియో తెలిపింది

కీసింగర్ కైరోరాక నేడే

కైరో, నవంబర్ 5

ఈజిప్టు అధ్యక్షుడు సాదత్‌తో చర్చలకై అమెరికా విదేశాంగమంత్రి కిసింగర్ రేపిక్కడికి రానున్నారు.

వారిద్దరి చర్చలకు సన్నాహాలు జరిపేందుకై ఈజిప్టు విదేశాంగ మంత్రి ఇస్మాయిల్ ఫామీ నేడు వాషింగ్టన్ నుండి కైరోవచ్చారు. కిసింగర్ ఇక్కడికి వచ్చినవెంటనే చర్చలు ప్రారంభమవుతాయట.

సుమిత్రాదేశాయి విడుదల

ఇండోర్, నవంబర్ 5

5 నెలలక్రిందట బెంగుళూరునుండి అదృశ్యమైపోయి, ఒక కర్ణాటక మంత్రి రాజీనామాకు కారణభూతమైన కుమారి సుమిత్రాదేశాయికి, ఆమెకు ఇష్టంవచ్చిన చోటికి వెళ్ళడానికి నేడు స్వేచ్ఛ లభించింది

కుమారి సుమిత్రా దేశాయిని గతరాత్రి బొంబాయినుండివచ్చిన ఆమెతల్లి శ్రీమతి నిర్మలాదేవి, సోదరుడు శ్రీ సుమంత దేశాయి, పినతల్లి కొడుకు శ్రీ అమృతభాయ్ పాటిల్ గుర్తు పట్టారు.

బొంబాయినుండి వారిని ఏ. ఐ. డి పోలీస్ సూపరింటెండెంటు శ్రీ యం. వి కె. రావు, కర్ణాటక పోలీసు అధికారి కొండ్యా తీసుకొని వచ్చారు.

కుమారి దేశాయిని వారు గుర్తించారని, ఆమెపై కర్ణాటకలో కేసు పెట్టడం జరగలేదు గనుక ఆమెను వదలి పెట్టడం జరిగిందని పోలీసు సూపరింటెండెంటు పత్రికలవారికి తెలిపారు.

ప్రస్తుతం ఆమె ఎక్కడకు వెళ్ళాలో నిర్ణయించుకొనే స్థితిలో లేదని తెలిపారు

సుభాషిణీ ఆర్ట్ పిక్చర్స్ తప్పక చూడండి!

ఇంటి దొంగలు

బి.వి.నరసయ్య

3 హేమాంబరధరరావు

పూర్ణాంబిక

విశాలాంధ్ర

1973 నవంబరు 6 మంగళవారం

భూస్వాములు 'స్వంత సేన'

వ్యవసాయ కార్మికవర్గం, పేద రైతాంగం సంఘటితపడి భూ ఆక్రమణ పోరాటాన్ని కొనసాగించి, వాటిద్వారా వచ్చిన ఫలితాలను అనుభవించేటప్పుడు లేదా వారి న్యాయమైన హక్కుల రక్షణకై ఆందోళన చేసేటప్పుడు కన్నెర్ర గలిగిన భూస్వామ్య వర్గం ఎంత దుర్మార్గానికైనా వెనుదీయకపోవడం వారి సహజ నైజం. మన దేశంలో యిలాంటి ఘటనలు జరిగాయి. ఇప్పుడు కూడా జరుగుతున్నాయి. మహారాష్ట్ర, బీహార్ లాంటి రాష్ట్రాలలో జరుగుతున్న సంఘటనలను చూసినా లేదా మన రాష్ట్రంలోని పల్లంకుర్రు ఘటనలను పరిశీలించినా యిది స్పష్టం అవుతూంది.

మహారాష్ట్రకు చెందిన భూలియాజిల్లా మహదా తాలూకాలోని శ్రామిక సంఘటన వెల్లడించిన సమాచారం ప్రకారం భూస్వాములు అనేక మంది రైతులను బేదఖల్ చేయించి వారిని "ప్రతిఘటించే" పాకులో 'స్వంత సేనల'ను తయారు చేస్తున్నారు. ఈ సేనలో 1200 మంది దొంగిలించబడిన రివాల్వర్లు, 100 మంది అశ్వికులైన హవల్దారులు, మోటారు సైకిళ్ళపై వెళ్ళే 12 మంది కమాండర్లు. ఈ సేన కార్యకలాపాలను సమన్వయం చేసే మేజరు వుంటారు. సంవత్సరానికి వారిని మేపేందుకు 20 లక్షల రూపాయలవుతుంది. ఈ మొత్తాన్ని భూస్వాములు భరిస్తారు. ఇవన్నీ ఎవరో కల్పించిన కాకమ్మ కథలు కావు. వారు అప్పుచేసి తన వద్దాలలో పంచిపెడుతున్న కరపత్రాలద్వారా బయటపడ్డ వగ్గనత్యాలు.

ఈ విషయంపై ప్రభుత్వం దర్యాప్తు కొనసాగిస్తున్నదని మహారాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు. పైగా ఇవి భూస్వాములు ఏర్పాటు చేసిన పైరక్షణ సంఘాలలో భాగమే నని, కొత్తవేమీకావని యీ ప్రతినిధి సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడు. భూస్వాములు, అభివృద్ధి నిరోధకుల కొమ్ముగానే ఈ ప్రభుత్వాల ఆదేశాలకు బద్ధులైన ఈ పాధికార ప్రతినిధులు యింతకంటే యేమి సంజాయిషీ యివ్వగలరు. ఈ సంఘాలతో ఒక సమాంతర్ సర్వాటుచేసి కాపలా వారికి తుపాకులు మొదలైన మారణాయుధాలు సమకూర్చేందుకు పంచదార ఫ్యాక్టరీ డైరెక్టరు ఒక పథకాన్ని రూపొందించారంటూ వచ్చిన వార్తలు ప్రభుత్వానికి తెలియదని చెప్పారు. మసిపూసి మారేడుగాయ చేయడంలో సిద్ధహస్తులైన ఈ ప్రతినిధుల మాటలు ఎవరు నమ్ముతారు?

అలాగే బీహార్ రాష్ట్రంలోని మధువనిజిల్లాలో పాలుకావు దార్లపై భూస్వాములు, అభివృద్ధినిరోధక శక్తులు బీభత్సకాండ జరుపుతూ అరాచక పరిస్థితి కల్పిస్తున్నారు. అనేక చోట్ల బేదఖళ్ళకు పాల్పడుతున్నారు. వీరి భూతుకాలను ఎదిరించి పోరాడుతున్న కమ్యూనిస్టుపార్టీపై కక్షగట్టారు. 15 మంది కమ్యూనిస్టు, రైతు నాయకులను పొట్టనపెట్టుకున్నారు. కాల్పుల జరిపి వందలమందిని గాయపరిచారు. మొత్తం 8 వేల మంది శాశ్వత రైతులపై క్రిమినల్ కేసులు బనాయించారు. 300 మంది యింకా జైళ్ళలో మ్రగ్గుతున్నారు.

ఇలాంటి ఘటనలు మన రాష్ట్రంలో గూడా జరిగాయి. పల్లంకుర్రు వ్యవసాయ కార్మికులపై ఎంతఎత్తున మారణకాండ జరిగిందో అందరికీ తెలుసు. ఈ దౌర్జన్యకాండను ఎదిరించి త్రిప్పికొట్టేందుకు వ్యవసాయ కార్మికవర్గం, రైతాంగం ఇంకా సంఘటితపడి పోరాడాల్సిన అవసరం ఎంతైనా వుంది. భూస్వామ్య వ్యవస్థకు కాలం చెల్లిన ఈ రోజుల్లో యింకా పాత పద్ధతుల్లో తమఆటలు సాగవని భూస్వాములు గుర్తుంచుకోవడం మంచిది.

హోటల్ రేట పెంపుకు వ్యతిరేకంగా ప్రత్యక్ష కార్యాచరణ

విద్యార్థి సదస్సు నిర్ణయం

విజయవాడ, నవంబరు 4

ఈ నెల 8 వ తేదీనుంచి హోటల్ రేట్లు పెంపులకు వ్యతిరేకంగా ప్రత్యక్ష కార్యాచరణకు పూనుకోవాలని నేడిక్కడ జరిగిన పట్టణ విద్యార్థి సదస్సు నిర్ణయించింది.

మొండి వైఖరిని వదిలించి 7 వ తేదీలోపుగా విద్యార్థి జన్యకార్యాచరణ కమిటీతో ఒక సమావేశానికి రావలసిందిగా హోటల్ యజమానులను సదస్సు కోరింది.

నేటి సాయంత్రం 4 గంటలకు కాళాశాల గిర్డ్‌హోమ్‌లో ఈ సదస్సు జరిగింది.

శ్రేయోభిలాషులు సి. నరసింహారావు, సి.హెచ్. నరసింహారావు, యం. కోటిరెడ్డి, యస్. ఏ రసూల్జా, సి.పి.ఆర్.రావు, కుమారి యం. సువర్ణ సదస్సుకు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు.

అరతకముందు శ్రీ కె. సుబ్బరాజు ప్రతినిధులకు స్వాగతం చెప్పారు.

సదస్సులో శ్రీయుతులు కె. వెంకట బాలయ్య, పి. మధు, ఆర్. రంగారావు ప్రసంగించారు.

అక్రమ లాభాపేక్షతో హోటల్ రేట్లు పెంచటాన్ని సదస్సు ఖండించింది. కనీస తేదీ వంది జరిగే ఆందోళనలో పాల్గొనవలసిందిగా విద్యార్థులందరిని, ప్రొగ్రెస్సివ్ రచయితల సంఘం సభ్యులు కోరారు.

హైదరాబాద్ విజయం

ఆంధ్రపై 10 వికెట్ల ఆధిక్యతతో

కొత్తగూడెం, నవంబరు 4

హైదరాబాద్ - ఆంధ్రదేశపర్య ఇక్కడ జరుగుతున్న రంజీ ట్రోఫీ పోటీలో హైదరాబాద్ జట్టు 10 వికెట్ల ఆధిక్యతతో విజయాన్ని సాధించింది.

ఒకరోజుపైన రెండు గంటల ఆటమిగిలి వుండగానే విజయాన్ని సాధించిన హైదరాబాద్ జట్టుకు ఈ పోటీలో 9 పాయింట్లు లభించాయి.

తొలిరోజు ఒకటవ తేదీన మొదలుకుని జరిగిన పోటీలో కర్నాటకజట్టుతో హైదరాబాద్ ఆడుతుంది.

నిన్న 17 వికెట్లనష్టానికి 112 పరుగులు చేసిన హైదరాబాద్ జట్టు మరో 10 పరుగులతో ఆలౌటయింది. ఆంధ్రజట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 71 పరుగులు చేసింది.

రెండవ ఇన్నింగ్స్‌లో ఆంధ్ర జట్టు 94 పరుగులు చేసింది. జయసింహ మరియు హాస్పేర్ జట్ల మూడేసి వికెట్లు తీసుకున్నారు.

కేరళకు 53 వేల టన్నుల బియ్యం

తిరువనంతపురం, నవంబరు 4

నవంబరుమాసంలో కేరళ రాష్ట్రానికి పంపిణీ చేసేందుకు కేరళకు 53 వేలటన్నుల బియ్యాన్ని కేటాయించినట్లు భారత ఆహార సంస్థ ప్రతినిధి ఒకరు చెప్పారు.

గత కొంతకాలం నుంచి 40 వేల టన్నుల మించి 45 వేలటన్నుల బియ్యం మాత్రమే కేటాయించటం జరిగిందని ఆయన చెప్పారు.

నవంబరు మాసానికి 20 వేల టన్నుల గోధుమలనుకూడా కేటాయించినట్లు ఆయన తెలిపారు.

మిలో యూనియన్ కాంగ్రెస్‌లో విలీనం

బనార్, నవంబరు 4

మిలోరంలో అధికార రాజకీయ పార్టీ అయిన మిలో యూనియన్ కాంగ్రెస్‌లో విలీనమైంది

నిన్న యిక్కడ ముగిసిన మిలో యూనియన్ పార్టీ సదస్సులో కాంగ్రెస్‌తో విలీనం కావాలని నిర్ణయం తీసుకోబడింది.

మిలో యూనియన్ అధ్యక్షుడు శ్రీ పి. హెచ్. పచ్చింగ నేడు ఒక ప్రకటనచేస్తూ తమపార్టీ కాంగ్రెస్‌తో విలీనం కావటంవల్ల రాష్ట్రంలో ఆరోగ్యకరమైన రాజకీయ వాతావరణంఏర్పడుతుందని, వివిధవర్గాలప్రజలలో సదభిప్రాయం ఏర్పడుతుందని అన్నాడు.

బంగ్లాదేశ్‌కు కువాయత్ గుర్తింపు

ఢాకా, నవంబరు 4

బంగ్లాదేశ్‌ను కువాయత్ నేడు గుర్తించినట్లు బి.బి.సి వేలార్త్రి తెలియజేసింది.

వారంరోజుల మంత్రివర్గ సమావేశానంతరం కువాయత్ ప్రభుత్వం పై విషయాన్ని ప్రకటించింది.

దీంతో బంగ్లాదేశ్‌ను గుర్తించిన దేశాల సంఖ్య 111కు చేరింది. బంగ్లాదేశ్‌ను గుర్తించిన అరబ్ దేశాలలో కువాయత్ 11 వ దేశం.

ఇరాక్‌లో లిబియా అధ్యక్షుని చర్చలు

బాగ్దాద్, నవంబరు 4

లిబియా నాయకుడు గడాఫీ ఇరాక్‌లో తన పర్యటన ముగించుకొని నేడు లిబియాకువెళ్ళగా అల్జీరియాఅధ్యక్షుడు బౌమెడిన్ సిరియామంత్రి నేడిక్కడకు వచ్చారు.

ఇరాక్ అధ్యక్షుడు హుస్సేన్ బాగ్దాద్‌లో లిబియా అధ్యక్షుడు గడాఫీ నిన్న రాత్రి చర్చలు జరిపి ఈ రోజు ఉదయం వెళ్ళిపోయారు.

లిబియా అధ్యక్షుడు హుసేన్ అస్వాన్‌తో చర్చలుజరిపి అల్జీరియా అధ్యక్షుడు బౌమెడిన్ ఈ రోజు ఉదయం ఇక్కడకు వచ్చారు.

జయ్యత్ పారిస్‌రాక

పారిస్, నవంబరు 4

ఫ్రాన్స్ అధ్యక్షుడు జార్జి పాంపిడోతో చర్చలు జరిపే నిమిత్తం ఈజిప్టు అధ్యక్షుడు అన్వర్ సాదత్ సలహాదారుడు మహమ్మద్ హస్సనైన్ హైకల్ నేడిక్కడకు వచ్చారు.

వచ్చిరాగానే ఈజిప్టు అధ్యక్షుడు ఫ్రాన్సుకు అధ్యక్షుడు పాంపిడోకు వివరించటానికి జయ్యత్‌ను అధ్యక్షుడు సాదత్ సంపినట్లు వెలిడిలకులుభావిస్తున్నారు. సాదత్ ఒక ప్రత్యేక సందేశాన్ని జయ్యత్‌తో సంపినట్లు పారిమాసియా వార్తాసంస్థ తెలియజేసింది.

పాంపిడోతో రేపు జయ్యత్ చర్చలు జరుపుతారు.

ఛార్జీల పెంపుదలకు బీహార్ ప్రభుత్వ అనుమతి

పాట్నా, నవంబరు 4

బస్సులు, ఆటోరిక్షాలు, పెంపోలు ఛార్జీలను 50 శాతంమేరకు సంపు చేసేందుకు నేడు బీహార్ ప్రభుత్వం అనుమతించింది.

కేంద్రప్రభుత్వం పెట్రోలు ధరను పెంచుచేసిన దృష్ట్యా ఛార్జీల పెంపును అనుమతించినట్లు నేడిక్కడ అధికార ప్రకటనలో తెలియజేయబడింది.

గృహిణులసమాఖ్య విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 4

పెట్రోలియం, కిరసనాయిల్, కుకింగ్ గ్యాస్ ల ధరలను తక్షణమే తగ్గించవలసిందిగా అఖిలభారత గృహిణుల సమాఖ్య నేడు ప్రభుత్వాన్ని కోరింది.

పెట్రోలు, కిరోసిన్, కుకింగ్ గ్యాస్ల ధరలను అకస్మాత్తుగా పెంచటం, నిత్యావసరాలను దొంగిలించేటట్లు చాలా తీవ్రమైనదని ఈ సమాఖ్య పేర్కొంది.

నిత్యావసరాలను తగ్గించేందుకు చరలను పెంచటం సరైన చర్యకాదని సమాఖ్య అధ్యక్షురాలు పాంపాత్రివిగమ్ అన్నారు.

రైతులపై వ్యాపారి గూండాల దాడి

ఎరువుల పంపిణీకి ఆటంకంగా లాఠీచార్జి : 144 సెక్షన్ విధింపు

(విశాలాంధ్ర ప్రత్యేక విలేకరి)

కాళహస్తి, నవంబరు 4

ఎరువులను కంట్రోలు రేటుకు విక్రయిస్తున్నట్లు నటిస్తూనే కాళహస్తిలో తన గూండాలతో రైతులపై దాడిచేయించి, ఆ తదుపరి పోలీసులచే లాఠీచార్జీ చేయించి 144 సెక్షన్‌ను విధించినట్లుగా వర్తిస్తి తి సృష్టించిన ఎరువులను రక్షించుకున్న వ్యాపారి ఎట్టకేలకు అరెస్టు అయినట్లయింది.

కాళహస్తి తాలూకాలో ఇటీవల కురిసిన వర్షాలకు రైతులు వరినాట్లు వేసుకొని యూరియా కొరకు తహసీల్దారు తున్నారు.

ఈ నెల 2 వ తేదీన శ్రీ కె.వి. రత్నంకు 600 బస్తాల యూరియా వచ్చినదని తెలియగానే రైతులంతా అక్కడికి చేరుకొని కంట్రోలుధరకు యివ్వాలని డిమాండ్ చేశారు. కంట్రోలుధరకు యివ్వనని చెప్పి ధైర్యం లేక వెంపిణీకి అంగీకరించగా మూడవతేదీన రైతులంతా క్యూలో నిలబడ్డారు. తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ పి. దశ్యారావు (అప్పోజేట్) యింకా రైతు నిన్నలు, రైతులను క్యూలో నిలబెట్టి ప్రశాంతంగా వెంపిణీ ఏర్పాట్లు జరిగేట్లు చూస్తుండగా ఛాయా మార్కెటుఏజెంట్లు గూండాలు క్యూపై దాడి చేసి చెదరగొట్టడానికి ప్రయత్నించారు. ఇది సమయం కొరకు కాచుకొని కూర్చున్న పోలీసులు వెంటనే రైతులపై విచక్షణారహితంగా లాఠీచార్జి చేసి కాంతి భద్రతల పేర ఆంధ్ర 144వ సెక్షన్ ప్రకటించారు. నాలుగవ తేదీన కంట్రోలు రేటుకు ఎరువులు అమ్మిస్తామని ఈ రాత్రికి రాత్రే కొంత నిల్వలను దాటవేయించారు.

మరుసటిరోజు దాదాపు వేయిమంది రైతులు తిరిగి వెళ్ళి ఎరువుల విషయం అడగ్గా ఎక్కడనిరుకడి లేదు చెప్పి వంగదాలు వాటినవారికి మాత్రమే యిస్తామని చెప్పారు. కాబట్టి కాలో ఎక్కువ దిగుబడి యిచ్చే వంగదాలు వాటినవారి సంఖ్య చాలా తక్కువ. కాని పలుకుబడి కలవారు ఎక్కువ దిగుబడి నిచ్చే వంగదాలను వాటినట్లు నమోదు చేయించుకొని అందాలు పెట్టి ఎరువులను కాజేస్తున్నారు.

ఎరువుల కేటాయింపులు పొందిన వారిని పోలాలను పరిశీలిస్తే వారు చేసిన మోసం, అవినీతుల అసలు రహస్యం బయటపడుతుంది. కాసుని, అటువంటి కర్కశ ప్రభుత్వం తక్షణమే పూనుకొని బాధ్యులై నవారిని శిక్షించి రైతాంగానికి ఎరువులు అర్థమయ్యేలాగా చూడాలని తీవ్ర కమ్యూనిస్టుపక్షులు శ్రీ రాధాకృష్ణజెట్టి ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

బందరులో భారీ వర్షాలు

బందరు, నవంబరు 4

మచిలీపట్నంలోనూ, పరిసర ప్రాంతాలలోనూ గం రాత్రి భారీ వర్షాలు పడ్డాయి. గత రాత్రి 92.4 మిల్లిమీటర్ల వర్షం పడినట్లు యిక్కడి అధికారులు చెప్పారు.

ఈ వర్షంవల్ల బందరు, దివి, గుడివాడ, కైకలూరు తాలూకాలలో వరి పంటలకు మరి కొంత నష్టం కలిగించింది.

గాయపడిన ఇజ్రాయిల్ సైనికుల అప్పగింత ప్రారంభం

ఈ జిప్టుచే

కైరో, నవంబరు 4

యోమకిపూర్ యుద్ధంలో గాయపడిన ఇజ్రాయిల్ యుద్ధ ఖైదీలను ఈజిప్టు ఇజ్రాయిల్‌కు అప్పగించడం ప్రారంభించిందని కైరోలో అధికార ప్రతినిధి తెలియజేశారు.

నాలుగు రోజుల క్రితమే గాయపడిన ఇజ్రాయిల్ యుద్ధ ఖైదీల అప్పగింత కార్యక్రమం ప్రారంభమైందని అయన అన్నారు.

అయితే ఇజ్రాయిల్ యింతవరకు గాయపడిన ఈజిప్టు యుద్ధ ఖైదీలను అప్పగించలేదని అయన తెలిపారు

ఇజ్రాయిల్ రేడియో ప్రకటన

ఇజ్రాయిల్ నవంబరు 4

గాయపడిన ఇజ్రాయిల్ సైనికులను ఇజ్రాయిల్‌కు అప్పగించడం ప్రారంభమైందని ఈజిప్టు ప్రతినిధి చేసిన ప్రకటనలో పేర్కొంటే వాస్తవం లేదని ఇజ్రాయిల్ రేడియో తెలియజేసింది.

చావన్ తిరువనంతపురంరాక

తిరువనంతపురం, నవంబరు 4

కేంద్ర అర్థికమంత్రి శ్రీ వై. బి. చావన్ సోమవారం మద్రాసు నుంచి యిక్కడకు వచ్చారు.

సిరియాలో కుజ్నెట్సోవ్ చర్చలు

డమాస్కస్, నవంబరు 4

సోవియట్ విదేశాంగ శాఖ ఉపమంత్రి కుజ్నెట్సోవ్ సిరియా విదేశాంగ మంత్రితో మొదటి దిపా చర్చలు జరిపారని నేడిక్కడ ప్రకటించారు.

రథం ప్రతిరూపాదు దైవేచ్ఛేనట!

తిరుమల అధికారుల వాపోయ్యాలం

తిరుపతి, నవంబరు 4

ఆలయం తిరుమల దేవస్థానం రథం క్రింద పడి నలుగురు మరణించి, ముగ్గురు వికలాంగులైన సంఘటన అంతా దైవేచ్ఛేనని, మానవమాత్రుల బాధ్యత ఏమీకాదని తిరుమల దేవస్థానం అధికారులు ఈ నెల రెండవ తేదీన యాత్రికుడ సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ ముందు వాంగ్మూలమిచ్చారు.

ఈ ప్రమాదానికి కారణం దేవస్థాన అధికారులు తగు జాగ్రత్తతీసుకోకపోవటమే నని, రథం వేగాన్ని అదుపుచేయటానికి వారిలో అక్కడక్కడ గండ్రయిపక పోయి కోవడం, రథం లాగటానికి దానికి ప్రేరణలు చేయటానికి అనుభవజ్ఞులైన తూలీలను పరంగులను చాలా తక్కువమందిని ఏర్పరుచుకోవటంవల్ల ఈ ప్రమాదం జరిగిందని అ ధ్యక్షుడు ఇ.వి.సి. శ్రీ వడివేలు స్థానిక వ్యాపారులు శ్రీయుతులు వుదుపోత్తం, కె. గోపాలనాయుడు రాధాకృష్ణ తదితరులు 20 మంది సాక్ష్యమిచ్చారు.

మరి కొంతమందిని విచారించిన తరువాత తమ నివేదికను ప్రభుత్వానికి అందజేయగలనని సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ సత్రకల లాలికి చెప్పారు. (వి. వి.)

మళయాళం నేర్చుకుంటున్న కేరళ గవర్నర్

తిరువనంతపురం, నవంబరు 5

కేరళ గవర్నరు శ్రీ ఎన్. ఎన్. సాంబూ మళయాళాన్ని పట్టుదలతో నేర్చుకుంటున్నారు.

మళయాళం ప్రాయత్నం. చదవడం గత ఏప్రిల్ నెల నుండి రోజుకు రెండు గంటల పాటు అభ్యాసం చేస్తున్నారు.

ఇప్పుడాయన కొద్దిగా మళయాళం మాట్లాడం, పత్రికల్లోని శీర్షికలను కూడా చదవగలుగుతున్నారు

పుస్తకాల సహాయంతో మళయాళం నేర్చుకోవాలని ఆయన నిర్ణయించుకొన్నారు.

పుస్తకాల సహాయంతో ఫ్రెంచి, ఇతర భాషలు అయన నేర్చుకోవడం జరిగింది

అయితే మళయాళం అంత సులువైన భాషగాదు. మళయాళంలో కొన్ని పదాలకు ద్విరుచ్చారణలు, కొన్ని అక్షరాల ఉచ్చారణ రెండు విధాలుగా వుంటుంది.

మిత్రదేశాలకు నూనె సరఫరా

అరబ్ దేశాల నూనె ఉత్పత్తిలో 25 శాతం కోత

కువాయత్, నవంబరు 5

నూనె ఉత్పత్తిలో 25 శాతం కోత పెరుతూ 10 అరబ్ దేశాలు నేటి ఉదయంక ప్రకటన చేశాయి.

అయితే అరబ్ మిత్ర దేశాలు ఈ కత్తిరింపువల్ల నష్టపోరాదని ఆ దేశాలు స్పష్టం చేశాయి.

పెర్షియన్‌గల్ఫ్ ఉత్పత్తి చేసిన పెట్రోలియం ఉత్పత్తి (ఎమోజాంగర్) 2ం శాతం తగ్గించాలని "అరబ్ పెట్రోలియం ఎగుమతి దేశాల సంస్థ"కు చెందిన 10మంది మంత్రులు నిర్ణయించినదేనని జరిగింది

25 శాతం కోతతో అమెరికా హాలెండ్ ఆరు ఇస్రేలీకే నంపిన నూనె ఉందని ఏడు గంటల సమావేశం అనంతరం మంత్రుల ప్రకటన తెలిపింది.

ప్రదానమైన నూనె పరిమయదార్లు కనీ పావసరంలేకు నూనె ఎగుమతిని ఎదించి, తద్వారా బహిష్కరణంలోనికి దేశాలకు తిరిగి నూనె సరఫరా కాకుండా చూసే విషయం ముఖ్యంగా చర్చించబడింది.

మిత్రులు శత్రువులను నిర్ణయిస్తున్నాం

"మా మిత్రులెవరో శత్రువులెవరో నిర్ణయిస్తున్నాం. మిత్రులకు తగిన నూనె అస్తాం అందువల్ల వారికి లోటు ఉండదు" అని ఒక కువాయత్ అధికారి అన్నారు.

వాషింగ్టన్‌లోసహా ఎక్కువ దేశాల రాజధానులకు ఇద్దరు మంత్రులను పంపి తమ నిర్ణయం వివరించాలని సమావేశం నిర్ణయించింది. వారిద్దరూ అల్జీరియా, పౌదీ అరేబియాలకు చెందినవారు.

ఈ సంస్థలో అల్జీరియా, పౌదీఅరేబియా, ఈజిప్టు, సిరియా, లిబియా, ఇరాక్, కువాయత్, బహరీన్, కాతార్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఉన్నాయి

1967 లో జరగనిదిన ప్రాంతాలను ఇజ్రాయిల్ ఖాళీచేసే. పాలస్తీనా ప్రజల హక్కులు పునరుద్ధరించేంతవరకూ నూనె ఉత్పత్తిలో ప్రతి నెలా 5 శాతం కోత విధించాలని ఈ సంస్థ గత నెల నిర్ణయించింది.

నవంబర్ మొత్తాల ప్రాతిపదికగా మరో 5 శాతం కోత విధించాలని కూడా నేటి నిర్ణయం తెలిపింది. ఇది డిసెంబర్ ఒకటి నుండి అమలులోకి వస్తుంది.

జపాన్ ఆశ్చర్యం

అరబ్ దేశాల నిర్ణయం పట్ల జపాన్ పరాజ్ వాయు, విద్యుత్ సంస్థ డైరెక్టర్ జనరల్ యామాగుబా నేడు తోక్యోలో ఆశ్చర్యం వ్యక్తంచేశారు. దీని పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయన్నారు.

సూయజ్ వద్ద ప్రమాద స్థితి

కైరో, నవంబరు 5

సూయజ్ కాల్వవద్ద పరిస్థితి "అత్యంత ప్రమాదకరంగా, తీవ్రంగా" ఉందని కైరో పత్రిక అభిప్రాయం నేడు రాసింది.

కాల్వలో పరిపాలనను స్వాధీనంచేసి, ఈజిప్టుకు పెద్ద ఎత్తున దాడి జరిపేందుకు సాకు కోసం ఇజ్రాయిల్ చూస్తోందని యిక్కడి పైనికారిపత్రి విమర్శించారు.

అమెరికా విదేశాంగ మంత్రి కిసింజర్ రేపు రాత్రికి యిక్కడికి రామన్నారనగా యిక్కడి యుద్ధంగురించి వివరాలకొద్దామన్నారు

1977 జూన్‌లో విద్యుదుత్పత్తి ప్రారంభం

శ్రీశైలం ప్రాజెక్టు ఇంజనీరు వెల్లడి

విజయవాడ, నవంబరు 5

శ్రీశైలం జల విద్యుత్ ప్రాజెక్టు మొదటి 110 మెగావాట్ల కొత్త విద్యుత్ జెనరేషన్ యూనిట్ 1977 జూన్‌లో పని ప్రారంభిస్తుందని ప్రాజెక్టు సూపరింటెండింగ్ యింజనీరు శ్రీ వీరాస్వామి తెలియజేశారు.

తొలిదశ కార్యక్రమంలోని రెండవ, మూడవ, నాల్గవ యూనిట్లు కూడా 1978వ సంవత్సరం నాటికి అంటే ప్రతి యూనిట్‌కు మధ్య ఆరు మాసాల వ్యవధిలో పని ప్రారంభిస్తాయని చెప్పారు.

ఈ వత్సరం 1973-74వ సంవత్సరంలో అంటే మూడవ ప్రణాళికలోనే పూర్తిదశాబ్దపని వుందని, అప్పుడు దీనికి రు. 38.48 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేయబడిందనీ అన్నారు.

కాని ఇప్పుడు ప్రకారం 1972 కి కూడా పూర్తి కాలేదని చెప్పాడు. నదిలో అనేక ప్రాజెక్టు కార్యక్రమంలో కష్టమైన ఇంజనీరింగ్, సమస్యలు ఎదురైనా వాటిని అధిగమించి 1967 నాటికి పనిపూర్తి చెయ్యడం జరిగిందని చెప్పారు.

అయితే తనకన్నా ఎదుటవారు నందున ఎక్కువ అభివృద్ధి సాధించలేదని నిర్మాణకార్యక్రమంనెమ్మదిగా జరగడం, పరికరాలెక్కువగా అవసరమైనప్పుడల్లా ప్రాజెక్టు వ్యయం రు. 138.25 కోట్లకు పెరిగిపోయిందని చెప్పారు.

(పాతేళ్ళ ప్రాంతంలో అయన విన్న పత్రికలు వారితో ప్రసంగించారు.

యు.పి. గవర్నర్‌తో త్రిపాఠి చర్చలు

లక్నో, నవంబరు 4

ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకులు శ్రీ కమలాపతి త్రిపాఠి నేడు రాష్ట్రగవర్నరు శ్రీ అక్బర్ అలీఖాన్‌తో చర్చలు కాసి, రాష్ట్రంలో రాష్ట్రపరిపాలనను ఎత్తి వేయవలసిందిగా కోరారు.

రాష్ట్ర గవర్నరుతో శ్రీ త్రిపాఠి 50 నిమిషాలపాటు చర్చలు జరిపారు. 30 నిమిషాల పాటు వారు ఒంటరిగా చర్చలు జరిపారు. తదుపరి గవర్నర్ సహాయకార్లు కూడా చర్చలలో పాల్గొన్నారు.

లక్నోకు తాను ఈ రోజే తిరిగి వచ్చానని రాష్ట్రపతి పాలనను ఎత్తివేసి ప్రాతినిధ్య ప్రభుత్వ ఏర్పాటుకు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ శ్రీ త్రిపాఠి తాను సమర్పించిన జ్ఞాపికను గవర్నరుకు పత్రికల వారికి చెప్పారు.

ఈ విషయాన్ని తాను లఖనవరికీలించి చేరుని, ఈ రోజు తన నివేదికను పంపిస్తానని గవర్నరు పత్రికల వారికి తెలిపారు.

నవంబరు 7 న తాను పత్రికలవారితో తిరిగి మాట్లాడుతానని అయన చెప్పారు.

పార్టీమారిన నాయకులు ఎప్పుడు ఎన్ని కోరికలే కోరినప్పటికీగవర్నరు తనను కోరారని శ్రీ త్రిపాఠి చెప్పారు.

గురువారంనాడు మారిన మంత్రివర్గం ప్రమాణస్వీకారం చేయగలదనిఆయనన్నారు.

ఇది ఇలా ఉండగా రేపు జరుగనున్న గవర్నరు పదవీ మహాసభ సమావేశం, రాష్ట్రంలో ఏర్పడిన మారిన పరిస్థితి పరిశీలించి గంటకు భావింపబడుతుంది.

రాష్ట్రంలో ప్రజాతంత్ర ప్రభుత్వాన్ని పునరుద్ధరించటంతోపాటు అనేక అంశాలను గురించి గవర్నరుతో తాను చర్చించాలని శ్రీ త్రిపాఠి చెప్పారు.

రాష్ట్రంలో విస్తృతపరిస్థితిలో ప్రాతినిధ్య ప్రభుత్వం ఏర్పడాలని, కాసనసభలో మెజారిటీ పార్టీని ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాలని తాను గవర్నర్‌కు జ్ఞాపిక వేశాక కోరినట్లు అయన తెలిపారు

లక్నోకు బహుగుణ

న్యూఢిల్లీ, నవంబర్ 4

నవంబరు 7 వ తేదీన యు. పి కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకత్వ ఎన్నిక జరగటానికి ముందు కేంద్రకమ్యూనికేషన్ల మంత్రి శ్రీ బహుగుణ, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులను కలుసుకొని వారి అభిప్రాయాలను తెలుసుకుంటారు.

శ్రీ బహుగుణ రేపు లక్నో బయలుదేరి వెళ్ళనున్నారు.

రాష్ట్ర రాజకీయాలకు సంబంధించిన అనేక అంశాలపై వివరణలు పొందేందుకు శ్రీ బహుగుణ నేడుకాంగ్రెస్ కేంద్రనాయకులతోనూ, యు. పి. కాంగ్రెస్ నాయకులతోనూ చర్చలుజరిపారు. నూతననాయకునిగాఎన్నుకోబడిన అనంతరం, మంత్రివర్గ ఏర్పాటుపై కేంద్ర నాయకులతో చర్చించి జరిపేందుకు శ్రీ బహుగుణ 7 వ తేదీనే యిక్కడకు తిరిగి వస్తారు.

శ్రీ బహుగుణ రేపు లక్నో బయలుదేరి వెళ్ళేముందు కేంద్ర ప్రణాళికామంత్రి శ్రీ డి. పి. ధర్‌తోకలుసుకొని, యు. పి. లో కొన్ని అభివృద్ధి కార్యక్రమాలను గురించి చర్చలు జరుపుతారని తెలిపుబడుతుంది.

ఉత్తరప్రదేశ్‌కు చెందిన పార్లమెంట్ సభ్యుని హోదాలోనే తాను ఈ చర్చలు జరుపుతానని శ్రీ బహుగుణ చెప్పారు.

తెలంగాణా వేర్పాటువాదుల సదస్సు

వరంగల్, నవంబరు 4

తెలంగాణా వేర్పాటువాదుల సదస్సు ఈ నెల 25 వ తేదీన యిక్కడజరుగుతుంది

సదస్సు నిర్వహణకు ఏర్పాట్లు చేసేందుకు అహ్వాన సంఘం ఏర్పడింది.

ఈ విషయాన్ని పార్లమెంట్ సభ్యులు శ్రీ యస్. బి. గిరి నేడిక్కడ ప్రకటించారు.

సదస్సుకు శ్రీయుతులు లోకోమెహతా, యస్. జి. గోర్, నీలమోడి, వాజ్‌పాయీలు హాజరవుతారని అయన చెప్పారు.

"ఆంధ్ర జనత" ఉద్యోగుల మెమొరాండం

హైదరాబాద్, నవంబరు 5

ఆంధ్రజనత దిన పత్రికను 44వ పెంబనే ప్రారంభించాలని తమకు బకాయి పడ్డ వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ ఆంధ్రజనత ఉద్యోగులు నేడు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కర్మకు మెమొరాండం అందజేశారు.

వారు ఆ మెమొరాండంలో వేతనాల బకాయి, ఓవర్ టైం అలవెన్సు, ఇంక్రిమెంట్లు, బోనస్‌లు అనేక వగైరా సమస్యలను గురించి కూడా తెలిపారు.

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నడుపుతున్న ఆంధ్ర జనత ప్రచురణ జూన్ 28 న ఆగిపోయింది.

ఆంధ్రజనత సంపాదకులు శ్రీ కాంద్రగడ్డ రాజగోపాలరావు సంపాదక పీఠంపై ఇంక్రిమెంట్లను అనేసారని, అయితే అన్ హోల్ పే. పి. సి. అధ్యక్షులు ఉత్తరువులను కూడా అల్లంపిస్తూ ఉద్యోగులకన్న ప్రెస్ వర్కర్లు అవసరమని నిస్తున్నారని మెమొరాండంలో పేర్కొన్నారు.

పాలకపార్టీ ఇతరులను పోషించడం బోధనలు చేస్తూ తన సొంత పత్రికలో పని చేస్తున్న ఉద్యోగుల స్వేచ్ఛ ప్రయోజనాలను రక్షించడంలో వివక్షకావడం అత్యంత దురదృష్టకరమైన విషయమని మెమొరాండం పేర్కొంటోంది.

1972 అక్టోబరునుంచి ఇప్పటి వరకు ఆంధ్రజనత వ్యవహారాలకు సంబంధించి సమగ్ర విద్యుత్ తనిఖీ కమిటీని ఏర్పాటు చేయాలని, ఆ కమిటీలో వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ అధ్యక్షునికూడా చేర్చుకోవాలని డిమాండ్ చేశారు.

అన్ని బకాయిలను తక్షణమే చెల్లించి, కొత్త పే స్కేళ్ళను నిర్ణయించాలని, కనీసం ఈ నెల 15 నుండి దినపత్రిక ప్రచురణను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

బెంగుళూరులో కొన్ని కా

సైనిక కుట్రకు నిక్సన్ పాల్పడే ప్రమాదం

కాలిఫోర్నియా ప్రతినిధి [illegible] అంచనా

అల్మీడా (కాలిఫోర్నియా), నవంబరు 4

అధ్యక్షుడు నిక్సన్ అధికారంలో కొనసాగడానికి అంతర్జాతీయ సంక్షోభం సృష్టించి, సైనికకుట్ర జరుపుతాడని పార్లమెంటు సభ్యుడు పోర్టర్ హాఫ్మన్ (కాలిఫోర్నియా) అన్నారు.

"వాటర్‌గేట్ తప్పుకు వ్యవహారంలో నిక్సన్ హస్తం ఉన్నదని ప్రత్యేక ప్రాసిక్యూటర్ హూర్తిగా రుజువు చేయడానికి ఒక రోజు ముందుగా ఆయన ఈ పనిచేస్తాడు" అని అల్మీడా నగరానికి వైమానిక స్థావరంలో నిన్న 250 మంది సూపర్‌వైజర్ల సమావేశంలో చెప్పారు.

"న్యాయం దగ్గరపడుతున్నకొద్దీ నిక్సన్‌కు దిక్కుతోచడంలేదు. అధ్యక్షుడి పదక్షణా రహిత ప్రవర్తన, దేశంలో సంవత్సన్న పైనిక ఉన్నాదికాస్తు ఉండడాన్నిబట్టిచూస్తే సైనిక తిరుగుబాటుకు యత్నం జరగవచ్చు నదేది ఊహాతీతమైనది కాదు. అధ్యక్షుడు మనాయసంగా అతి తీవ్ర జాతీయ అత్యవసర పరిస్థితి సృష్టించగలడు. వార్తా మీడియాతో, సుప్రీంకోర్టుతో మూలా ముల్లె సర్దించి, అధికారం హస్తగతం చేసుకోవాలని తన సైనికాధికారులకు చెప్పగలడు" అన్నారు.

అయితే సైనికకుట్రకు సంబంధించి వైట్ హౌస్ అంతరంగిక సమాచారమేదీ తనకు తెలియదన్నారు.

స్పార్క్స్ ప్రకటన హాస్యాస్పదంగా ఉందని ఫ్లోరిడా వైట్ హౌస్ అధ్యక్ష ప్రతినిధి వ్యాఖ్య.

క్లిష్ట సమయంలోనైనా నిక్సన్ పదవివీడరు

వైట్‌హౌస్ ప్రకటన

ఫ్లోరిడా, నవంబరు 3

"ఈ క్లిష్ట సమయంలోనైనా," అధ్యక్షుడు నిక్సన్‌కు "రాజీనామాచేసే ఆలోచన లేదు" అని వైట్‌హౌస్ నిన్న ప్రకటించింది.

చేవ్‌ఆంతర్జాతీయ గురించి కొత్తగా చెలరేగిన దుమారం "అంతశేల్పు కోవాలని అనుకుంటున్నారుగాని దీనినుండి తప్పుకోవాలని చూడడంలేదు" అని వైట్ హౌస్ ప్రతినిధి జారెన్ చెప్పారు.

"నిజం నికడమీద తెలిసి తర్వాత అమెరికా ప్రజలందరూ అర్థం చేసుకుంటారని" నిక్సన్ నిర్భరంగా వున్నట్లు ఆయన అన్నారు.

అధ్యక్షుడి సంభాషణల రహస్యం దాయలేదు. మార్పులేదు, ధ్వంసంచేయలేదు అని జారెన్ ప్రకటించారు.

త్వరలో మెమొరాండం

1973 ఏప్రిల్ 16 వ తేదిన వైట్‌హౌస్ న్యాయవాది జాన్‌దీన్‌తో కాను జరిగిన సంభాషణపై ఫెడరల్ కోర్టుకు నిక్సన్ త్వరలో మెమొరాండం సమర్పించబడుతున్నారని ఆయన తెలిపారు.

సెనెట్‌లో ఇర్విన్ బిల్లు

వాషింగ్టన్, నవంబర్ 3

వైట్‌హౌస్‌లో నిక్సన్ సంభాషణల రహస్యచేవ్‌తోసహా అధికార సమాచారాన్ని పొందడానికి పార్లమెంటు చేసే సూటీలపై అధ్యక్షుడి జల్లా కోర్టుకు అధికారమిచ్చేబిల్లును సెనెటర్ ఇర్విన్ నిన్న ప్రవేశ పెట్టారు.

అమెరికా, సైగాన్‌ల నిందా ప్రచారం

విప్లవ ప్రభుత్వ విమర్శ

పారిస్, నవంబరు 3

పారిస్ శాంతి ఒప్పందాన్ని ఒకపక్క "భగ్నం" చేస్తూ దాని నుండి ప్రజల దృష్టిని మళ్లించడానికి అమెరికా, సైగాన్‌లు తమపై నిందా "ప్రచారం" ప్రారంభించాయని దక్షిణ వియత్నాం తాత్కాలిక విప్లవ ప్రభుత్వం విమర్శించింది

విప్లవ ప్రభుత్వం ఉత్తరవియత్నాంతో కలిసి దక్షిణ వియత్నాంపై దాడికిసన్నాహం జరుపుతోందన్న నిరాధారమైన ఆరోపణను నిన్న ఇక్కడ ఒక ప్రకటనలో తిరస్కరించింది.

కీలుబొమ్మ ప్రభుత్వ ఆంతరంగిక సంక్షోభాన్ని కప్పిపెట్టడానికి థియూ "యుద్ధప్రకటనల లాంటివి" చేస్తున్నాడని తెలిపింది.

271 వేలసార్లు కాల్పుల విరమణ ఉల్లంఘన

ఈఏడు జనవరి 28 నుండి అక్టోబర్ 31 వరకూ కాల్పుల విరమణను కీలుబొమ్మ ప్రభుత్వం 271వేల సార్లు ఉల్లంఘించిందని విప్లవ ప్రభుత్వం నేడు ప్రకటించినట్లు వియత్నాం న్యూస్ ఏజన్సీ తెలిపింది

సెంట్రల్ హైలాండ్స్‌లో ఘర్షణ

దక్షిణవియత్నాం సెంట్రల్‌హైలాండ్స్‌లో నేడు కీలుబొమ్మసేన విముక్తిసేనల మధ్య తుపాకీ కాల్పులు జరిగింది. జనవరి 28 తర్వాత జరిగిన పెద్ద సంఘర్షణలలో ఇదొకటి.

ఇంతా, కాంబుమ్ దాయిలాక్‌లలో జరిగిన దాడులలో కొంతమంది పౌరులు, విముక్తి సైనికులు మరణించారు.

పాక్‌లో సోవియట్ ఇంజనీర్ల బృందం

ఇస్లామాబాద్, నవంబర్ 4

గుర్రూపద్ద కర్మాగార విద్యుత్‌కేంద్ర నిర్మాణంలో పాకిస్తాన్‌కు సాయపడేందుకు సోవియట్ ఇంజనీర్ల బృందం ఇక్కడికి వచ్చింది. ఈ కేంద్రంలో సోవియట్ నిర్మించిన 210 వేల కిలోవాట్ల జెనరేటర్ ఏర్పాటు చేస్తారు.

"చైనా నాయకులతో ఫలప్రదమైన చర్చలు"

— విట్లాం వెల్లడి

టోకియో, నవంబరు 4

గత కొద్ది రోజులుగా తాను చైనా నాయకులతో జరిపిన చర్చలు ఫలప్రదమైనవి అని ఆస్ట్రేలియా ప్రధాని గఫ్‌విట్లాం అన్నారు.

పెకింగ్‌లో తన గౌరవార్థం ఏర్పాటు చేసిన విందు సందర్భంగా ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారని విస్తృత వార్తాసంస్థ తెలిపింది. ఆస్ట్రేలియా ప్రధాని ప్రస్తుతం చైనాలో పర్యటిస్తున్నారు.

చిలీలో యూనివర్సిటీల "సైనికీకరణ"

కాంటియాగో, నవంబరు 4

చిలీపై సైనికులావామనక భావాలుగల వేలాది విద్యార్థులను యూనివర్సిటీల నుంచి వెళ్లగొట్టింది. ఇప్పుడు అక్కడ ఒక్క యూనివర్సిటీలోకూడా విద్యావేత్తలు రెక్టార్లుగా పనిచేయడంలేదు.

అన్ని యూనివర్సిటీల్లో జనరల్స్ తప్పితే అడ్మిరల్స్ మాత్రమే యూనివర్సిటీ రెక్టార్లుగా వ్యవహరిస్తున్నారు.

ఇప్పటికే దాదాపు 6 వేలమంది విద్యార్థులను పై చదువులకు వెళ్ళకుండా డిబార్ చేశారు. వందిలాదిమంది ప్రొఫెసర్లను, విద్యార్థులను అరెస్టు చేశారు కొన్ని సూక్ష్మాన్ని సాంతం మూసివేశారు.

రెక్టార్లుగా వ్యవహరిస్తున్న సైనికాధికార్లు యూనివర్సిటీ విద్యార్థుల రాజకీయ కార్యక్రమంపై అంక్షలు ప్రకటించారు.

యూనివర్సిటీలోకి విద్యార్థులను చేర్చుకొనే సమయంలో వారి రాజకీయ దృక్పథాలకు, అభిప్రాయాలకు "ప్రాముఖ్యం" ఇస్తున్నారు.

పత్రికలకు ఉమ్మడి ముద్రణ సౌకర్యం

జలంధర్, నవంబర్ 4

వార్తాపత్రికల ధరలు తగ్గించేందుకు ఉమ్మడి ముద్రణ సౌకర్యం కలిగించాలన్న సూచనను పరిశీలిస్తున్నామని కేంద్ర హోం మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ చెప్పారు.

మూడురోజులపాటు జరిగిన అఖిలభారత పత్రికా సంపాదకుల మహాసభ ముగింపు సందర్భంగా ఆయన నిన్న ఇక్కడ ప్రసంగించారు. పెద్ద నగరంలో 34 యూనిట్లున్న రోటరీ యంత్రాన్ని ఏర్పాటుచేస్తే అనేక పత్రికలకు అది సౌకర్యం కలిగించగలదన్నారు. పత్రికల ఉత్పత్తి సర్క్యులేషన్‌కు సంబంధించిన ఇబ్బందులకు సంపాదకులు దూరంగా ఉన్నపుడే ప్రకటనదార్ల ఒత్తిడి నుండి స్వేచ్ఛ ఉంటుందన్నారు.

సోషలిస్టుపార్టీకి 2 వేల మంది రాజీనామా

జబల్‌పూర్ మేయర్‌తోసహా

జబల్‌పూర్, నవంబరు 4

జబల్‌పూర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీ కె. ఎల్. దూబే, ఎలుగుబంటి మున్సిపల్ కౌన్సిలర్లతోసహా మరొక 2 వేల మంది సోషలిస్టుపార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారని శ్రీ దూబే నేడిక్కడ తెలియచేశారు.

రాష్ట్ర సోషలిస్టుపార్టీ కార్యవర్గం తనపై క్రమశిక్షణా చర్యలు తీసుకొనుటకై ఇచ్చిన సంజాయిషీ నోటీసును ప్రస్తావించి, మేయరిగా తాను ఎన్నికైన విపక్ష పార్టీలోని అన్ని పదవులకు తాను రాజీనామా ఇవ్వడం జరిగింది కనుక ఇక పార్టీ నుండి తొలగించే సమస్య ఉత్పన్నం కాదని అన్నారు.

పార్టీ ప్రయోజనాలకు వ్యతిరేకంగా తానెప్పుడూ పనిచేయలేదని తెలిపారు.

తనలోపాటు, తన సానుభూతి పరులు కాంగ్రెస్‌లో చేరే విషయం ఇంకా నిర్ణయం కాలేదని తెలిపారు.

సాగర్ ఆయకట్టు పథకానికి తుదిరూపం

నల్గొండ, నవంబరు 4

నాగార్జునసాగర్ ఎడమ కాల్వకింద ఆయకట్టు రోడ్డు బృహత్పథకానికి తుదిరూపమివ్వబడుతుందని నల్గొండజిల్లా కలెక్టరు చెప్పారు.

ఎడమకాల్వనీటిపారుదలజిల్లాస్థాయికమిటీ సమావేశంలో గత నెల 40 వ తేదిన ఆయన ప్రసంగించారు.

జనవరిలో హెడ్‌మాస్టర్‌లకు అకౌంట్ టెస్టులు

హైదరాబాద్, నవంబరు 4

సెకండరీ, ట్రైనింగ్ పాఠశాలల హెడ్‌మాస్టర్లకు 1974 జనవరిలో అకౌంట్ టెస్టులు జరుగుతాయని నిన్న ఇక్కడ ప్రకటించారు.

డిసెంబరు 15 లోగా జరిమానా లేకుండా పరీక్ష ఫీజు కట్టవచ్చును. దరఖాస్తులకు ఆఖరు తేదీ డిసెంబరు 31

కాన్పూరులో కృత్రిమ అవయవాల ఫ్యాక్టరి

మంత్రి ఖాదిల్కర్ వెల్లడి

పూనా, నవంబరు 4

వికలాంగులకు కృత్రిమ అవయవాలను తయారుచేసే ఒక పెద్ద ఫ్యాక్టరీని కాన్పూరులో నెలకొల్పడానికి ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆరోగ్యకుటుంబ నియంత్రణ శాఖమంత్రి శ్రీ ఆర్. కె. ఖాదిల్కర్ నేడిక్కడ తెలియచేశారు.

జాతీయరక్షణ నిధులనుండి ఈ ఫ్యాక్టరి నిర్మాణానికి సొమ్ము అందుబాటులోకి తెస్తారని తెలిపారు.

కృత్రిమ అవయవాలకు సంబంధించిన మొదటి అంతర్జాతీయ శిక్షణా తరగతులకు ప్రారంభోత్సవంచేస్తూ 5 వ పంచవర్షప్రణాళికా కాలంలో మారుమూల ప్రాంతాల ప్రజలకు పునరావాస సౌకర్యాలు అందుబాటులోకి తెచ్చడానికి 40 కేంద్రాలు ఏర్పాటు చేయబడతాయని తెలిపారు.

ఈ కేంద్రాలను పడిపేలాకి బోధన, శిక్షణ యివ్వడానికై 5 శిక్షణా కేంద్రాలు స్థాపించబడతాయని తెలిపారు.

ఎంత తక్కువ అంచనా వేసి నప్పటికి దేశంలో దాదాపు 3 కోట్ల మంది వికలాంగులున్నారని, అందులో 1 కోటి, 5 లక్షల మంది పూర్తి అవయవాలు లోపించిన వారని ఆయన తెలిపారు.

ప్రారంభోత్సవానికి శ్రీ ఖాదిల్కర్ స్వయంగా హాజరు గాలేదు. ఆయన ప్రసంగాన్ని శ్రీ మేజర్ జనరల్ ఎస్. కె. అనంత నారాయణన్ చదివారు

ఈ శిక్షణా తరగతులను కేంద్ర ఆరోగ్య, కుటుంబ నియంత్రణశాఖ, ప్రపంచ ఆరోగ్య సంస్థ సంయుక్తంగా ఏర్పాటు చేశాయి.

ఎలక్ట్రానిక్ కేంద్రాలకు విదేశమారకద్రవ్యం

న్యూఢిల్లీ, నవంబరు 4

ఎలక్ట్రానిక్ పరిశ్రమ ఏర్పాటుచేసిన ప్రతి పరిశోధన అభివృద్ధి కేంద్రానికి రు. 25 వేల విదేశీమారక ద్రవ్యాన్ని మంజూరుచేయాలని ఎలక్ట్రానిక్స్ డిపార్టుమెంటు నిర్ణయించింది

ఎలక్ట్రానిక్ పరిశ్రమల పరిశ్రమల అసోసియేషన్ సమావేశాన్ని అధ్యక్షత వహిస్తూ ఎలక్ట్రానిక్స్ కమీషన్ ఛైర్మన్ శ్రీ ప్రొఫెసర్ యం. జి. కె. మీనన్ ఈ విషయాన్ని తెలిపారు.

మేలురకం ఎలక్ట్రానిక్ పరికరాలన్ను ఉత్పత్తి చేసేందుకు ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రిజిష్టర్ కాబడిన పరిశోధన అభివృద్ధి కేంద్రాలకు ప్రభుత్వం ఈ సొమ్మును ఇస్తుందని తెలిపారు.

అవసరమైతే ఈ సొమ్మును ఇటీవల ఏర్పడిన భారతీయ ఎలక్ట్రానిక్స్ సహకార సమితి అనుమతితో పెంచవచ్చునని అయన అన్నారు.

ప్రస్తుతం ఏర్పాటయిన కాంతా కూపర్ ఎలక్ట్రానిక్స్ ఎగుమతి మండలం, వచ్చే సంవత్సరం ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల ఎగుమతి ప్రారంభిస్తుందని తెలిపారు.

ప్రమాణికంగా వుండే ఎలక్ట్రానిక్ పరికరాలను ఉత్పత్తి చేయాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.

ఎలక్ట్రానిక్ రంగ త్వరలో ఒక పరిణామ ప్రారంభిస్తుందని, ఎలక్ట్రానిక్‌కు సంబంధించి సమాచారం వివరంగా అభ్యసమవుతుందని తెలియచేశారు.

మారినర్ - 10 లో ఫొటో కార్యక్రమం

కొనసాగింపు

పసాడేనా (కాలిఫోర్నియా), నవంబరు 5

శుక్ర, బుధ గ్రహాల పరిశీలనకై ప్రయోగించబడిన మారినర్ - 10 ఉప గ్రహంలో అమర్చబడిన రెండు హీటింగ్ పరికరాలు పనిచెయ్యనంత మాత్రాన, ఆ ఉపగ్రహం లోని ఫొటోలు తీసే పరికరం చేసే పనికి ఏ మాత్రం అడ్డంకి ఏర్పడదని కాము అభిస్తున్నట్లు శాస్త్రజ్ఞులు నిన్న యిక్కడ తెలిపారు.

స్థానిక జెట్ ప్రొపెల్షన్ లేబొరేటరీలోని ఫ్లైట్ కంట్రోలర్ల ప్రతినిధి మాట్లాడుతూ మారినర్‌లోని యితర అన్ని పరికరాలు బాగానే పనిచేస్తున్నాయని, ప్రస్తుతం మారినర్ భూమికి 6 లక్షల కిలోమీటర్ల దూరంలో వుందని అన్నారు.

కెమెరా హీటర్లు పనిచేయక పోవడమే ఫొటోలు రాకపోవడానికి కారణమని కనిపెట్టారని శాస్త్రవేత్తలు అందోళన వ్యక్తం చేసినట్లు తెలిపారు.

అయితే, అదే రోజు తర్వాత వచ్చిన ఫొటోలు స్పష్టంగా వుండడంతో, హీటర్లు లేక పోయినప్పటికి కెమెరాలు పని చేస్తాయనే అభిప్రాయాన్ని శాస్త్రవేత్తలు వ్యక్తం చేశారు.

మారినర్ పంపే భూమి, చంద్రుడు ఫొటోలను, తర్వాత తీసే శుక్రుడు, బుధ గ్రహాల ఫొటోలను ఉపయోగించి లెక్కలు కట్టాలని శాస్త్రవేత్తలు పథకం వేస్తున్నట్లు ఆ ప్రతినిధి వివరించారు.

1974 ఫిబ్రవరి 5 వ తేదీ నాటికి శుక్ర గ్రహం వద్దకు, 1974 మార్చి 29 వ తేదీ నాటికి బుధగ్రహం వద్దకు మారినర్ - 10 చేరుకుంటుంది.

మారినర్-10 ఫొటో ఉత్పత్తి పథకం కాకుండా, మరొక 7 పరిశీలనలు జరపవలసి వుంది. భూమి వాతావరణంలో అల్ట్రా వైలెట్ కిరణాలప్రసరణానికి సంబంధించిన వివరాలను, భూమి చుట్టూ కల రేడియేషన్ బెల్టుల సమాచారాన్ని తెలుసుకోవలసి వుంది.

పుదుచ్చేరి డి.ఎం.కె లో విభేదాలు

పుదుచ్చేరి, నవంబరు 5

ఇటీవల ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీతో జరిపిన చర్చలకు ఎటువంటి రాజకీయ ప్రాధాన్యత లేదని పుదుచ్చేరి ముఖ్యమంత్రి శ్రీ వరూక్‌మారికర్ అండించారు. ప్రధానమంత్రిని లాంఛన ప్రాయంగానే కలుసుకున్నానని ఆయన అన్నారు.

వచ్చే సంవత్సరం ఎన్నికలలో యితర పార్టీలతో పొత్తుకు సంబంధించి డి.ఎం.కె. నాయకత్వంలో విభేదాలున్న దృష్ట్యా శ్రీ మారికర్ అండించినప్పటికి ప్రధానితో ఆయన చర్చలకు ఎక్కువ ప్రాధాన్యత వున్నదని రాజకీయ వర్గాలు అంటున్నాయి.

కాంగ్రెసును, అన్నా డి.యం.కె. కమ్యూనిస్టుపార్టీ సంఘటనను ఓడించేందుకు సిండికేట్‌తో నైనా పొత్తు కలవాలని డి.యం.కె కార్యదర్శి శ్రీ షణ్ముగం నాయకత్వాన గల వర్గం అంటున్నది. "ఢిల్లీ సామ్రాజ్యవాదం, దాని తాబేదార్లను" ఓడించే పోరాటంలో సిండికేట్‌ను మిత్ర పార్టీగా పరిగణించాలని షణ్ముగం వర్గం అంటున్నది.

ఈ ఎత్తుగడలను శ్రీ మారికర్ వ్యతిరేకిస్తున్నట్లు తెలుస్తున్నది. కాంగ్రెసుతో సంబంధాలను మెరుగుపరుచుకోలే నట్లయితే ఒంటరిగానే డి.యం.కె పోటీ చేయాలని ఆయన అంటున్నారు. ముఖ్యమంత్రిగా కొనసాగాలనే నవనీతంకృష్ణతోనే శ్రీమారికర్ ఆవిరంగా అంటున్నారని డి.యం.కె. వర్గాలు ఆరోపిస్తున్నాయి రాష్ట్ర స్వయం ప్రతిపత్తిసమస్యపై ప్రధానంగా కాంగ్రెసుతోనే పోరాడుతున్న దృష్ట్యా కాంగ్రెసుతో సంబంధాలకు అవకాశంలేదని వీరు అంటున్నారు.

కాంగ్రెసుతో మెరుగయిన సంబంధాల ఏర్పాటు పేడతో అన్నా డి.యం.కె.లో చేరేందుకు శ్రీ మారికర్ ఎత్తువేస్తున్నారని షణ్ముగంవర్గం అంటున్నది అన్నా డి.ఎం.కె సు ముఖ్యమంత్రి బలపరచడమే కాకుండా కమ్యూనిస్టుపార్టీ, కాంగ్రెసులతో జనాంతిక తర్పులు జరుపుతున్నారని కూడ శ్రీ షణ్ముగంవర్గం ఆరోపిస్తున్నది.

ముఖ కమ్ములాటలు ఫలితంగా డి.ఎం.కె ప్రభుత్వం పడిపోయే అవకాశం వున్నదని, రాష్ట్రపతి పాలన విధించడం తుందనికి రాజకీయ వర్గాలు వూహిస్తున్నాయి.

కాంబోడియాలో పట్టణం విముక్తి

నాంఫెన్, నవంబరు 5

కాంబోడియా జాతీయ విముక్తి దళాలు రాజధాని నాంఫెన్‌కు నైరుతిగా 38 కిలోమీటర్ల దూరంలోవున్న ట్రాం ఖ్నార్ పట్టణాన్ని నిన్న ఉదయం విముక్తిచేశాయి.

పట్టణానికిదగ్గరలోవున్న మరో గ్రామాన్ని కూడా స్వాధీనం చేసుకునేందుకు విముక్తి యోధులు ప్రయత్నిస్తున్నారు. పట్టణాన్ని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు లాన్‌నాల్ కీలుబొమ్మ ప్రభుత్వపైన్యాలు చేసిన యత్నాన్నివిముక్తి యోధులు నిమ్మరించారు.

రాజధానికి అతిచేరువలో మరో గ్రామంపై లాన్‌నాల్ దళాల దాడిని విముక్తిమోధులు త్రిప్పి కొట్టారు ఈ గ్రామం మెకాంగ్ నది అవతల గట్టున వున్నది.

కాంపాంగ్‌సామ్ రేవులో కలిపి జాతీయ రహదారి - 4పై విముక్తిమోధులు విజయవంతంగా గండికొట్టి గలిగారు.

కుజ్నెత్సోవ్‌కు సాదత్ సందేశం

బీరుట్, నవంబరు 4

భద్రతాసమితి తీర్మానం 338 మేరకు అక్టోబరు 22 నాటి శ్రేణులకు ఇజ్రాయిల్ ఉపసంహరించకొనకపోతే తాము మిస్రు తుండబోమని ఈజిప్టు అధ్యక్షుడు సాదత్ స్పష్టంచేశారని బీరుట్ పత్రిక అల్‌అన్వార్ తెలిపింది.

సోవియట్ ప్రధాని ఉపవిదేశాంగమంత్రి వాసిలీ కుజ్నెత్సోవ్‌కు శుక్రవారం అందజేసిన సందేశంలో సాదత్ ఈ విషయం తెలిపినట్లు ఆ పత్రిక కైరో విలేకరి రాశారు.

కువాయిట్ పొరిటిలేనియాంనుండి తిరిగి వచ్చిన వెంటనే కుజ్నెత్సోవ్‌తో సాదత్ సంప్రదించారు.

విరసం కవులను విడుదల చేయాలి

కృష్ణాజిల్లా పౌరహక్కుల మహాసభ తీర్మానం

విజయవాడ, నవంబరు 5

ఉగ్రవాదులపై కుట్రకేసులను ఎత్తివేయాలని, విరసం కవులను విడుదల చేయాలని కోరుతూ నేడిక్కడ మాంటిసోరి ఆడిటోరియంలో జరిగిన కృష్ణాజిల్లా పౌరహక్కుల మహాసభ కోరింది.

మహాసభకు శ్రీ కె. వి. యస్. యస్. ప్రసాదరావు అధ్యక్షత వహించారు.

మహాసభలో శ్రీ తరిమెల నాగిరెడ్డి ప్రసంగిస్తూ, గ్రామ స్థాయి వరకు పౌరహక్కుల సంఘాలు ఏర్పాటుచేయాలన్నారు. లెబెల్‌పై వున్నవారి స్వేచ్ఛను అరికట్టే చర్యలు రద్దుకు ఉద్యమం నిర్మించాలని అన్నారు.

అరుణాచల శ్రీ శ్రీ ప్రసంగిస్తూ అవినీతి, లంచగొండితనంతో కంపుకొడుతున్న యీ ప్రభుత్వాన్ని కూల్చడానికి పరిస్థితి పరిపక్వంగా వుందన్నారు.

మహాసభలో యం. కాశ్యాలాముని, నింగరాజు రామకృష్ణయ్య, శ్రీమతి కొడారి సంపూర్ణమ్మ, జొన్నలగడ్డ రామలింగయ్య ప్రభృతులు ప్రసంగించారు.

అనంతర సాయంత్రం న్యూఇండియా హోటల్ సెంటర్‌లో బహిరంగసభ జరిగింది.

సరైన సమయంలో కేప్‌వర్డీ దీవుల్లో సాయుధపోరాటం

డాకార్, నవంబరు 4

సంపూర్ణ విముక్తికై పోరాటం సాగిస్తూ సరైన సమయంలో కేప్‌వర్డీ దీవులలోకూడా సాయుధ పోరాటం విస్తరిస్తామని స్వతంత్ర గినీబిసావు నూతన ప్రభుత్వ అధ్యక్షుడు లూయీకాబ్రల్ ప్రకటించారు.

సెనెగల్ రాజధాని డాకార్‌లో నిన్న ఆయన పత్రికాగోష్ఠి జరిపారు. నూతన ప్రభుత్వానికి అనుకూలంగా ఇటీవల జరిగిన 80 దేశాలు ఓట్ చేయడం అనేక పోర్చుగల్ మిత్రదేశాలు గైర్హాజరుకావడంవల్ల అయన హర్షం వ్యక్తంచేశాయి.

గతంలో వలస ప్రాంతాలుగాఉన్న కొన్ని దేశాలు కూడా తమకు వ్యతిరేకంగా ఓట్ చేయడాన్ని అయన నిరసించారు. నాలో పోర్చుగల్ తర్యలను కాబ్రల్ ఖండించారు.

టాక్సీ, ఆటోరిక్షాల బాడుగల హెచ్చింపు

కర్ణాటక ప్రభుత్వ నిర్ణయం

బెంగుళూరు, నవంబరు 4

పెట్రోల్ ధరలు పెరిగిపోయిన దృష్ట్యా టాక్సీల, టాక్సీ కాబ్‌ల ఆటో రిక్షాల బాడుగలు పెంచాలని కర్ణాటక ప్రభుత్వం నిర్ణయించింది.

పెంచిన ధరలపై అభ్యంతరాలను విన్న తరువాత, తుదిసారిగా ప్రకటనచేసిన అనంతరం, హెచ్చింపుచేర్పు ప్రకటించబడతాయి. అభ్యంతరాలు తెలిపేందుకై డిసెంబరు 10 వ తేదీ తుదిగడువుగా నిర్ణయించబడింది.

హెచ్చింపు రేట్లప్రకారం ఆటోరిక్షాలకు ప్రతికిలోమీటరుకు 40 పైసలు, ప్రతి 3 వ కిలోమీటరుకు, అందులో భాగానికి 10 పైసలు, కనీస చార్జి 0.75 పైసలు చొప్పున నిర్ణయించబడింది. ప్రతి 15 నిమిషాలకు వెయిటింగ్ చార్జి 20 పైసలకు మించకుండాను, 10 కిలోగ్రాముల బరువు కలిగిన ప్రతి వస్తువుకు 6 పైసలకు మించకుండా లగేజి రేటు నిర్ణయించబడింది.

మోటారు కాబ్ (టాక్సీలు, జీపీ టాక్సీలు)! డ్రైవరుతో సహా బరువుగురికంటే ఎక్కువ సీటింగ్ కెపాసిటీ లేని మోటారు కాబ్‌కు ప్రతి కిలోమీటరుకు రు. 75 పైసలు రేటు, మైలుదాటి 1/5 వంతు కిలోమీటరుకు 15 పైసలు రేటు నిర్ణయించబడింది.

కనీస చార్జి రు. 1.50 వుండాలి

ప్రతి మూడు నిముషాలకు వెయిటింగ్ చార్జి 10 పైసలు. కాబ్ వెలుపల వేసి తెచ్చిన ప్రతి వస్తువుకు 10 పైసలకు మించకుండా లగేజి నిర్ణయించబడింది.

డ్రైవరు కాకుండా నలుగురికి మించకుండా సీటింగ్ కెపాసిటీగల జీపీ టాక్సీలలో ప్రతి కిలోమీటరుకు 60 పైసలు, కిలోమీటరులో 1/5 వ వంతు కిలోమీటరు వరకు 12 పైసలు నిర్ణయించబడింది.

కనీస చార్జి రు. 1.20 పైసలు, వెయిటింగ్ చార్జి ప్రతి 3 నిమిషాలకు10పై సలు. కాబ్ బయటవేసిన ప్రతి వస్తువుకు 10పై సలు లగేజి చార్జి నిర్ణయించబడింది ఇదే విధంగా యితర పెద్ద రకం టాక్సీలకు, మీడియం టాక్సీలకు రేట్లు నిర్ణయించబడ్డాయి

మధ్యప్రదేశ్‌లో పెట్రోలు ధర హెచ్చింపుకు నిరసన

కలకత్తాలో పలుపార్టీలచే

కలకత్తా, నవంబరు 4

పెట్రోలు, కిరోసిన్, వంటింగ్‌గాస్ ధరల హెచ్చింపును వెంటనే ఉపసంహరించుకో వలసిందిగా మార్క్సిస్టుపార్టీ, ఆర్.యస్.పి పార్టీలు నాయకులు నేడు డిమాండు చేశారు.

పెట్రోలుధరలను హేతుబద్ధంగా పెంచడం ఏమాత్రం న్యాయసమ్మతం కాదని మార్క్సిస్టుపార్టీ పొలిట్ బ్యూరో ఒక ప్రత్యేక ప్రకటనలో తెలియచేసింది. కొత్తగా విధించిన ఎక్సైజ్ డ్యూటీలను ఉపసంహరించు కోవలసిందిగాను, క్రూడాయిల్ ధరలను నూనె కంపెనీలే భరించాలని వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఎక్కువ రిసెన్యూ సంపాదించాలనే ఆశాంక్షలో విదేశీ కంపెనీలను కూడా మించి పోయిందని తెలిపారు

ఈ పరిస్థితుల్లో, కలకత్తాలోని టాక్సీ మెన్ జరుపుతున్న సమ్మె నేడు రెండవ రోజు. సుమారు 9 వేల టాక్సీలు సమ్మెలో పాల్గొన్నాయి.

లీటరు ధర రూపాయివంతున ప్రతి టాక్సీకి రోజుకు 25 లీటర్ల పెట్రోలు ప్రభుత్వం సరఫరా చెయ్యాలని కోరుతూ టాక్సీమెన్ నిరవధిక సమ్మె జరుపుతున్నట్లు కార్యాచరణ సంఘ కన్వీనర్ శ్రీ కల్యాణ్ భద్ర తెలిపారు.

కర్ణాటక రేడియో స్టేషన్ సమస్య

శ్రీ ఈశ్వరరెడ్డి లేఖకు శ్రీ శరీన్ సమాధానం

హైదరాబాదు, నవంబరు 5

కడప రేడియో స్టేషన్‌ను పూర్తి స్థాయి స్టేషన్‌గా మార్చాలని పార్లమెంటు సభ్యులు శ్రీ పై. ఈశ్వరరెడ్డి గవర్నరు పట్టాభిరాములకు లేఖ వ్రాశారు.

కడపరేడియో స్టేషన్‌ను అప్‌గ్రేడ్ చేయాలని ఇదివరకే కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది, ఈ విషయం కేంద్ర సమాచార శాఖ స్టేట్‌మంత్రి శ్రీ బి.కె గుజ్రాల్ పెట్టిన బిల్లో హైదరాబాదు వచ్చినవుడు తప్పించటం జగిగిందని రేడియో స్టేషన్ విషయం కేంద్ర వ్రణాళికా మంత్రిత్వశాఖకు కూడా తెలియచేయటం జరిగిందని శ్రీ శరీన్ తన లేఖలో తెలిపారు.

ఇందుకు ప్రారంభదశగా సాయంత్రం రిలే కార్యక్రమాలకు అడనంగా ఉదయం, మధ్యాహ్నం కూడా రిలే చేయాలని యిదే కాకుండా ఆ స్టేషన్ మండి వ్యవసాయ కార్యక్రమాన్ని ప్రసారం చేయాలని కేంద్ర ప్రభుత్వం యిదివరకే నిర్ణయించిందని ఆయన తెలిపాడు. ఇందుకు తగిన సిబ్బందిని నియమించటానికి చర్యలు తీసుకుంటున్నామని, వచ్చే కొద్ది నెలల్లో మూడు ప్రసారాలను కడప స్టేషన్ రిలే చేయటం ప్రారంభిస్తుందని ఆయన తెలిపాడు.

తప్పుడు తూకాల వల్ల దుష్ఫలితాలు

మిశ్రా కమిటీ వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 5

పావుల్లో రిపాలకి మిఠాయిలు కొన్నవారు కిలో గ్రాముకు రు.1-20 నష్టపోవడం జరిగిందని వాణిజ్య మంత్రిత్వశాఖ అందనా మిఠాయిలు పెట్టే పనియోగదాదునికి అమ్మే అట్టపెట్టెలతూకం మిఠాయితూకంలో కనీసం ఎదోవంకు వుండటమే ఈ నష్టానికికారణం.

పనియోగదాదునికి అట్టపెట్టెలతోమిఠాయి అమ్మడం చేత ఆ షాపు యజమాని సంవత్సరానికి రు. 36 వేలు అదనంగా లాభం సంపాదిస్తున్నట్లు వాణిజ్య మంత్రిత్వశాఖ నియమించిన "తూకాల కొంతల కమిటీ" తెలియచేసింది

న్యాయశాఖ సహాయ కార్యదర్శి శ్రీ ఎస్. కె. మిశ్రా చైర్మన్‌గా ఈ కమిటీని ఏర్పాటు చేసింది.

ఈ విధమైన తక్కువ తూకాలవల్ల శాస్త్ర విద్యకు, పాఠశాలలకు, కాలేజీలకు ఎంతో అవకాశం జరుగుతున్నదని "మిశ్రా కమిటీ" తెలిపింది.

ఉదాహరణకు సైన్సువిద్యార్థులు ప్రయోగశాలల్లో వాడే మిల్లీగ్రాం తూకాలు లోపటా యిష్టంగా వున్నాయని సెకనల్ పిజికల్ లేబరేటరీ తెలియచేసింది.

ఈ కమిటీ ముందుకువచ్చిన తూకపు రాళ్ళలో 80 శాతం తూకాలు సరిగా లేవని కమిటీ వెల్లడించింది.

ఆ తూకపురాళ్ళపై 'వర్తకానికి కాదు' అని ముద్రించి వుండటంచేత ఆ రాళ్ళను అమ్మినవారివిగాని, తయారుచేసినవారిని గాని శిక్షించే అవకాశంలేకుండా పోతున్నవని ఆ కమిటీ తెలిపింది.

దద్దు పరిచి

రాజమండ్రి వార్తలు

రోడ్డుకం రైలుబ్రిడ్జి

రాజమండ్రి, నవంబరు 3

"రాజమండ్రివద్ద గోదావరి నదిపై నిర్మిస్తున్న రోడ్డు.కం.రైలుబ్రిడ్జి 1974 మార్చి నెలకు పూర్తి కాగలదు" అని గత నెల 31 వ యిక్కడ సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజరు శ్రీ పి. ఎస్. కౌల్ పత్రికా విలేకరులకు చెప్పారు.

"బ్రిడ్జి నిర్మాణానికి జపాన్ నుండి ఇనుము, స్టీలు రావడంలో కొద్ది ఆలస్యం వల్ల బ్రిడ్జి నిర్మాణం షెడ్యూలు ప్రకారం జరగకపోయినా ప్రాంరంభోత్సవం మార్చి ఆఖరుకి జరుగవచ్చును" అన్నారు

"ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంవల్ల దక్షిణ మధ్య రైల్వేకి 18 కోట్ల రూపాయలు నష్టం వాటిల్లింది" అని కూడా చెప్పారు.

శ్రీ కౌల్, డివిజనల్ సూపరింటెండెంటు తదితర అధికార్లు వెంటరాగా రెండవ బ్రిడ్జి నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించారు

శ్రీ కౌల్‌కి పలుసంస్థల తరఫున విజ్ఞాపన పత్రాలు సమర్పించారు

రాజమండ్రి వాణిజ్యమండలి తరఫున కార్యదర్శి శ్రీ ముద్రగడ సూర్యారావు తమ విజ్ఞాపన ఎత్రంలో "పోలవరం డివిజన్‌ని సౌత్ సెంట్రల్ రైల్వేనుండి విడదీసి, సెంట్రలురైల్వేలో కలుపుటకు ప్రయత్నాలు జరుగుతున్న దృష్ట్యా గుంటకల్ డివిజన్‌ని విడదీసి దక్షిణమధ్య రైల్వేలో కలపడం న్యాయమూ, అంధ్రుల అభిమతమూ" అని కోరారు.

జనరల్‌మేనేజర్ శ్రీ కౌల్‌కి ప్రెసిడెంట్ తరఫున అధ్యక్షులు శ్రీ జి. ఎస్. ఆర్. ఆంజనేయులు, కార్యదర్శి శ్రీ ముద్దూరి కృష్ణ సమర్పించిన విజ్ఞాపన పత్రంలో రాజమండ్రి జర్నలిస్టులకు లోగడ తాయిదా పడిన గోవా కంటెస్టెడ్ బూదును పునరుద్ధరించాలని చిన్న పత్రికలకు రైల్వే ఎక్స్ గ్రేషియా మెంటు న్యూసుఇవ్వాలని, జర్నలిస్టులకు ప్రీప్లాటు పారంటిక్కట్లుఇవ్వాలని, గోదావరి రైల్వే స్టేషన్‌కి ఉత్తర భాగంలో రెండవ టికెట్ బుకింగ్ ఆఫీసు తెరవాలని, హౌరా-హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌కు రోజూ ఢిల్లీ రోగేసు రాజమండ్రిలో ఎటాచ్ చెయ్యాలి" కోరారు.

ఆంధ్రా గ్రాఫైట్ మాన్యుఫ్యాక్చరర్సు ఎసోసియేషన్ తరఫున కార్యదర్శి శ్రీ లొడాస లక్ష్మణరావు, పట్టణ ప్రముఖుల సంఘం తరఫున శ్రీ వాడేపల్లి దాసి రాజు మెమొరాండా లిచ్చారు.

228 బస్తాల బియ్యం స్వాధీనం

పేదల్లు కేళుడు ఇక్కడికి విన్న శెల్లా బాబుమూలు రెండు లారీలలో తరలిస్తే 228 బస్తాల బియ్యాన్ని విశాలమ్మ గారు డి. ఎస్. ఎ. శ్రీ వామనరావు స్వాధీనపరచుకున్నారు.

ఈ బియ్యం రేషనుపని ఏ వస్తువులు కైనా చెయ్యలేదు.

దొరగ్ సారా పట్టివేత

ఎత్తైన్ డిప్యూటీ కమిషనర్ శ్రీ ఆర్. ఆర్. అన్నా, ఎత్తైన్ ఆసిస్టెంటు సూపరింటెండెంటు శ్రీ కె. శ్యామలరావు, రాజమండ్రి ఆసిస్టెంటు సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు శ్రీ జస్పాల్‌సింగ్ తమ సిబ్బందితో సాయంతో ఇటీవల రాజమండ్రిలోనూ చుట్టుప్రక్కల గ్రామాలలోను దాడులు జరిపి 6300 లీటర్ల ఆరాక్ డిస్టిలేషన్ వాష్, 551 లీటర్ల దొంగసారాయిని 6 పై కిళ్ళని స్వాధీనపరచుకొని ఇరవై మందికి పైగా అరెస్టు చేశారు. అందరి మీదా కేసులు పెట్టారు.

ఉత్తమ విద్యార్థి

ఈ సంవత్సరం పట్టణంలోగల అన్ని హైస్కూళ్ళలోని విద్యార్థులందరికంటే 10వ తరగతి పబ్లిక్ పరీక్షలో హెచ్చు మార్కులు సంపాదించి ఉత్తమ విద్యార్థిగా ఎన్నికైన వి ఆఱయ్ దొంద్వాని (బాల విజ్ఞానమందిర్)కి శ్రీ వాన్నా కేదారేశ్వరుడు రు. 116/- ల బహుమతిని అందచేశారు.

హెడ్ క్వార్టర్స్ ఆస్పత్రి డాక్టర్ల అవినీతి, నిర్లక్ష్యం

రాజమండ్రి హెడ్ క్వార్టర్సు ఆసుపత్రిలో కొందరు డాక్టర్ల అంతగొండి విధానం, వైద్య పద్ధతులు రోగుల్ని విసిగించి, నిస్పృహలో ముంచెత్తి వేస్తున్నాయి. డబ్బు చేతిలో పడితేనే కాని వైద్యం జరగని పరిస్థితిపట్టి రోగులు నరక యాతన అనుభవిస్తున్నారు. దాహాటంగా ఈ విషయం పైకి చెపితే జరిగే వైద్యం ప్రమాదానికి దారి తీస్తుందేమోనని భయపడుతున్నారు.

ఏదో కొందరి మొహమాటానికి కొందరు రోగుల్ని చేర్చుకున్నా కొద్ది రోజులలోనే డైటికి పంపివేసిన చుదనలున్నాయి.

ఆసరేషన్ల విషయంలో రోగులు పడే అవస్థ వర్ణనాతీతం. వారానికి రెండుసార్లు జనరల్ ఆసరేషన్లు జరుగుతాయి. ఆ రోజున కూడా రెండు గంటలు దాటితే ఆపరేషన్లు జరగగాని పరిస్థితులు కల్పించబడుతున్నాయని చెప్పబడుతోంది

డాక్టర్లు కొందరు దాహాటంగా ఒకరిమీద ఒకరు లంబగొండి తనాన్ని ఆరోపించుకుంటున్నారు. ముఖ్యంగా అసువత్రి ఉన్నత అధికారిమీదకూడా అనేక ఆరోపణలువినబడుతున్నాయి.

అయన పెషన్‌కి చెందిన ఒక శ్రీ రోగి రెండు మాసములుపైగా అసువత్రిలో పడి వుంది. ఆమెకి శస్త్రచికిత్స జరగలేదు.

ఇదికాక కొందరు డాక్టర్లు రోగులతో వ్యవహరించే నిర్లక్ష్య వైఖరి సహింపరానిదిగా వుంది.

ఈ హాస్పిటల్‌కి ఒక సర్జికల్ కమిటీ వుంది. అది ఈ స్వార్థపరుల కొమ్ముగాసేదిగా తయారైంది.

ఈ అసువత్రి రోగుల దీనావస్థ విని తక్కువిద్దే ప్రయత్నం చేయవలసిన బాధ్యత ఉన్నవారెవరుందే.

అమరజీవి విగ్రహావిష్కరణ

ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా నవంబరు ఒకటిన శ్రీపొట్టిశ్రీరాములు కలాచిగ్రహ ప్రతిష్ఠాపన కమిటీఆధ్వర్యాన కోటగుమ్మం ప్రకాశం పార్కులో శ్రీ వాకా అప్పన్నస్వామి అధ్యక్షతన అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని శ్రీ బోయిన వీరభద్రరావు ఆవిష్కరించారు.

వి. టి. కాలేజి తరస్వాంతెంటు శ్రీ పేరూరి సత్యనారాయణ స్వాగతం చెప్పారు.

శ్రీ బాలరాజు మహర్షి సభకు ప్రారంభిస్తూ "పొట్టి శ్రీరాములు త్యాగం, ధైర్యం, సాహసం ప్రతి ఆంధ్రుడికీ ఆదర్శప్రాయం కావాలి" అన్నారు.

ఈ సందర్భంగా కార్యకర్తలు పలువురు మండి పేకరించిన బహియన్‌లు, వీరబ్రహ్మం గోదావరిజిల్లా రివిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ పి. ఏ. నిలియమ్సు శ్రీమతి అజాసుందరి అమ్మ ప్రసంగాలను పాపరి చేశారు.

శ్రీ మిరియాల వెంకట్రావు వందన సమర్పణ చేశారు.

బందరు తాలూకా యువజన సదస్సు సన్నాహాలు

బందరు, నవంబరు 3

బందరు తాలూకా పెడన గ్రామంలో ఈ నెల 7వ తాలూకా యువజన సదస్సును పెద్ద ఎత్తున జరిపేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.

100 మంది 200 వరకు ప్రతినిధులు రామన్న యీ సదస్సు నిర్వహణకై యిటీవల ఆహ్వాన సంఘాన్ని ఎన్నుకున్నారు.

శ్రీ జక్కుంట వెంకటరావు అధ్యక్షులుగా శ్రీ వేగిశెట్టి కోట్నాగమల్లయ్య ఉపాధ్యక్షులుగా, శ్రీ ఎం. కృష్ణారావు కార్యదర్శిగా ఆయక్కుంట ప్రభాకరరావు సహాయ కార్యదర్శిగా మరో 11 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

సదస్సు అనంతరం ఆరోజు రాత్రి బహిరంగసభ, సాంస్కృతిక కార్యక్రమాలుంటాయి.

మూడు జిల్లాలకు ఆహార మండలం

శ్రీ మొకర అప్పారావు డిమాండ్

విజయనగరం, నవంబరు 3

తూర్పు గోదావరి జిల్లాలో కలిపి విశాఖ, శ్రీకాకుళం జిల్లాల ఆహార మండలం ఏర్పాటు చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ విజయనగరం తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ మొకర అప్పారావు క్రింది ప్రకటన చేశారు:

సుమారు రెండు నెలల క్రితం వరకు తూర్పుగోదావరిజిల్లాను ఈ మండలంనుండి వేరుగావుంచారు. అనంతరం వివిధ పార్టీలు, వ్యక్తులు, సంస్థల ఆందోళన వలితంగా తూర్పు గోదావరిజిల్లాను కలపడం జరిగింది.

అంతవరకు మార్కెట్టులో వున్న ధర నియ్యం బస్తా ఒకిన్నింటికి 10, 15 రూపాయలు తగ్గింది. అక్టోబరు మొదటి వారం నుండి తిరిగి తూర్పు గోదావరి జిల్లాను విడదీయడం వలన నియ్యం ధర పెరిగింది.

దీని వలన జిల్లా పరిహద్దులో వున్న ఉద్యోగుల అవినీతి పెరగడం, వర్తకులు అనేక వ్యయ ప్రయాసలవల్ల అక్రమ సర్దుతులు అనుసరించి లాంచీలు ఇచ్చి యాత్ర ప్రకారం రవాణా కొనసాగించడం జరుగుతున్నది.

ఈ ఆందోళనా సంబంధి యిచ్చిన మెట్టాన్ని ధర పెంచివేసి ప్రజలపైన దుర్భర తప్పదం లేదు.

కాబట్టి పైన తెలిపిన మూడు జిల్లాలతో కలిపి ఆహార మండలాన్ని ఏర్పాటు చేయవలసిందిగా వివిధ రాజకీయపార్టీలు, సంస్థలు, వ్యక్తులు ప్రభుత్వాన్ని పత్రికా ద్వారా చేయవలసిందిగా కోరుతున్నాను.

నవంబరు దినోత్సవం: కృష్ణాజిల్లా యువజన సమాఖ్య కార్యవర్గ నిర్ణయం

విజయవాడ, నవంబరు 1

నవంబరు ఉత్సవాల సందర్భంగా గ్రూప్ సమావేశాలు, బహిరంగసభలు నిర్వహించాలని కృష్ణాజిల్లా యువజన సమాఖ్య కార్యవర్గ విస్తృత సమావేశం నిర్ణయించింది.

ఈ సమావేశం అక్టోబరు 28వ తేదిన విజయవాడలో శ్రీ బంపాని రాధాకృష్ణ అధ్యక్షతన జరిగింది

జిల్లా సమాఖ్య కార్యదర్శి శ్రీ ఎస్. నాగేశ్వరరావు జిల్లాలో కార్యక్రమాలను సమీక్షించారు.

వివిధ తాలూకాలలో కార్యక్రమంపై వచ్చిన సభ్యులు రిపోర్టు లిచ్చారు.

జిల్లాలో 8 వేల సభ్యత్వం చేర్చాలని నిర్ణయం తీసుకున్నారు.

నవంబరు 7 న జరగనున్న కార్యక్రమం తీసుకున్నారు.

ముందుగా మాలింపాటి రాజ భాస్కరరావు, బూరాడ కేశవయ్య, అలెండి, నెమ్మదాల మృతికి సంతాపం ప్రకటిస్తూ తీర్మానం చేశారు.

బలోపేతమైన వ్యవసాయ కార్మిక ఉద్యమం అవశ్యకత

జనగామ తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ ముఖ్య కార్యకర్తలసమావేశంలో శ్రీకోండ్రు సుబ్బారావు పిలుపు

వరంగల్, నవంబరు 2

భూస్వాముల, అభివృద్ధి నిరోధకుల అడ్డు కట్టించి, గ్రామీణ ప్రాంతంలో వారి పట్టును తుది ముట్టించవలసియుంటే యింకా నిర్మాణయుతమైన, బలోపేతమైన వ్యవసాయ కార్మిక ఉద్యమం అవసరమని, కార్యకర్తలు చురుకుగా కదిలి గ్రామాలలో సంఘ నిర్మాణాన్ని పటిష్టం చేసేందుకు అవసరమైన దీక్షతో కృషి చేయాలని రాష్ట్ర సంఘ అధ్యక్షులు శ్రీ కోండ్రు సుబ్బారావు పిలుపిచ్చారు.

ఇటీవల వరంగల్‌జిల్లా జనగామ తాలూకా పిడుస్సున్న పేరుగ్రామంలో జరిగి తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ అయన పై విధంగా అన్నారు.

వివిధ గ్రామాల నుండి 60 మంది ముఖ్య కార్యకర్తలు హాజరైన యీ సమావేశానికి శ్రీ జిల్లా నర్సింహారెడ్డి అధ్యక్షతవహించారు.

సమావేశంలో శ్రీ సుబ్బారావు మాట్లాడుతూ 26 సంవత్సరాల స్వతంత్ర భారత దేశంలో గ్రామీణ ప్రాంతంలో 75 శాతంగా వున్న వ్యవసాయ కార్మికుల జీవిత విధానంలో మార్పు రాలేదన్నారు. వ్యవసాయ కార్మికులు, పేద రైతులు కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన ఎలా ప్రతిఘటించింది వివరించారు.

అనంతరం రాష్ట్రనాయకులు శ్రీకొండవర్తి గోపాలరావు, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ ఎల్. వెంకట్రామయ్య, వ్యవసాయ కార్మిక సమస్యలపై మాట్లాడారు. తాలూకా సంఘ కార్యదర్శి శ్రీ డి. విగౌడ్ తాలూకాలో వ్యవసాయ కార్మిక సంఘ నిర్మాణ సమస్యలపై మాట్లాడారు. శ్రీ అర్. మల్లారెడ్డి తమ యువజనోత్సవ అనుభవాలను వివరించారు.

పాలచర్ల రాజవరం గ్రామ వ్యవసాయ కార్మిక మహాసభ

పశ్చిమగోదావరిజిల్లా పోలవరం తాలూకా పాలచర్ల రాజవరం గ్రామ వ్యవసాయ కార్మిక మహాసభ గత నెల 29న శ్రీ వేమూలపల్లి సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది

తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ ముప్పా మునియ్య కమ్యూనిస్టుపార్టీ, వివిధ ప్రజాసంఘాల నాయకత్వాన యిటీవల జరిగిన అధిక ధరల వ్యతిరేక ఉద్యమం, దాని ఫలితాలను వివరించి, వ్యవసాయ కార్మిక సంఘాన్ని బలోపేతం చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు

వ్యవసాయ కార్మికులకు శ్రీలకు రు. 2.50, పురుషులకు రు. 3.50 కూలి పాడియుటకు కృషి చెయ్యాలని నిర్ణయించారు

ఈ నెలాఖరుకు సంఘ సభ్యత్వం 150 చేర్చింపాలని నిర్ణయించారు.

శ్రీ సంపాల గంగరాజు అధ్యక్షులుగా, శ్రీ చిరికి రామారావు కార్యదర్శిగా 11 మందితో కమిటీ ఎన్నుకున్నారు.

బందరుతాలూకా కమ్యూనిస్టు సమితి- వ్యవసాయ కార్మిక సంఘ జనరల్‌బాడీ

బందరు తాలూకా కమ్యూనిస్టు సమితి, వ్యవసాయ కార్మికసంఘ జనరల్‌బాడీ సమావేశం గతనెల 31న పెడనలో జరిగింది.

రైతు పెద్దలు, తదితరులు ఆహ్వానించబడిన యీ సమావేశానికి 30 గ్రామాలనుండి 130 మంది హాజరయ్యారు. శ్రీ తుమ్మా నరసింహారావు అధ్యక్షత వహించారు.

తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ మెట్ల వీరయ్య మాట్లాడుతూ గ్రామాలలో భూముల పంపకం గురించి, రామన్న సీజనులో కోతకు రు. 3, కట్టేతకు రు. 6, కోతకట్టేత మక్తా ఎకరానికి రు. 45 రేట్లు సాధించేందుకు కృషి చేయాలని, గ్రామీణ వ్యవసాయ కార్మికసంఘం నిర్మాణానికి పూనుకోవాలని అన్నారు.

జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ మోదుమూడి శ్రీహరిరావు రాజకీయపరిస్థితినివివరించారు. జిల్లా యువజననాయకులు శ్రీ ఎస్. నాగేశ్వరరావు నవంబరు 7 న జరగనున్న తాలూకా యువజన సదస్సు గురించి మాట్లాడారు.

ఈ యువజన సదస్సుకు వివిధ గ్రామాల నుండి 175 మంది ప్రతినిధులను పంపాలని కార్యక్రమం తీసుకున్నారు.

వ్యవసాయ కార్మిక సంఘ సభ్యత్వం చేర్పించేందుకు కోటాలు తీసుకున్నారు.

షటిల్ బాడ్మింటన్ పోటీలు

విజయవాడ, నవంబరు 5

మూడవ ఆంధ్ర షటిల్ బాడ్మింటన్ చాంపియన్‌షిప్ పోటీలను డిసెంబర్ 13-16 తేదీలలో నిర్వహించాలని ఆంధ్రా షటిల్ బాడ్మింటన్ అసోసియేషన్ కార్యవర్గం నిర్ణయించింది.

కార్యవర్గం అక్టోబరు 31 వ తేదీన జనకదుర్గ థియేటర్‌లో సమావేశమై నిర్ణయం చేసింది పోటీలు నిర్వహణ బాధ్యత కృష్ణాజిల్లా షటిల్ బాడ్మింటన్ అసోసియేషన్‌కు అప్పగించబడింది.

పోటీలు మెన్స్, వెటరన్స్, బాయిస్, గరల్స్, లేడీస్ సింగిల్స్, డబుల్స్,మిక్స్‌డ్ డబుల్స్‌లలో జరుగుతాయి.

సుస్థిర శాంతికై అధిక దేశాల ఆక్రాంత

శ్రీ జగ్‌జీవన్‌రాం ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 4

అత్యధిక సంఖ్యాక దేశాలు సుస్థిర ప్రపంచశాంతిని కోరుతున్నాయనే అంశాన్ని వర్సిటీయా పర్యటన సందర్భం చేసిందని రక్షణ మంత్రి శ్రీ జగజీవన్‌రాం నేడిక్కడ చెప్పారు.

ఆసియా, ప్రపంచ శాంతి అనే అంశాలపై జరిగిన గోష్ఠిలో జగజీవన్‌రాం ప్రపంచిస్తూ,ప్రపంచ ప్రజాసమస్యలపైనా పరిష్కారానికియుద్ధాలు,హింసాయుతవర్యవహారాల వ్యతిరేక తెలియజేసిన అంశం, వర్సిటీయా పర్యటన అంతం చేసేందుకై అమెరికా, సోవియట్ యూనియన్లు, తదితర దేశాలు కొనసాగించిన చర్యలద్వారా స్పష్టమైందని అన్నారు.

ప్రపంచంలో సోవియట్ యూనియన్ అమెరికాలు యింక ఎంతమాత్రం అగ్రరాజ్యాలు కావనే అవగాహన కలుగుతోందనీ ప్రపంచంలోని యితర దేశాల వ్యవహారాలను నిర్ణయించడంలో చైనా, యూరప్ దేశాలు, ప్రాముఖ్యంగా సంపన్న వంతమైన జపాన్ దేశాలను ఏ మాత్రం త్రోసిపుచ్చడం సాధ్యం కాదనీ ఆయన అన్నారు.

ప్రపంచంలో సుస్థిర శాంతి నెలకొనేందుకు పైన పేర్కొనబడిన పరిణామాలు ప్రయోజనకరమైనవని జగజీవన్‌రాం అన్నారు.

11,12 తరగతులకు ప్రత్యేక బోర్డులు

మద్రాసు, నవంబరు 4

పాఠశాలల్లో 11, 12 తరగతుల వ్యవహారాల నిర్వహణకు స్వయం ప్రతిపత్తిగల బోర్డులను రాష్ట్రప్రభుత్వాలు ఏర్పాటు చేయాలని జాతీయవిద్య కమిటీ సూచించింది.

11, 12 తరగతుల వ్యవహారాలపై యూనివర్సిటీకి అధికారం ఉండాలన్న అంశాన్ని కూడ కమిటీ వ్యతిరేకిస్తోంది నెల రోజులలోగా కేంద్రానికి కమిటీ నివేదిక సమర్పించవలసి ఉంటుంది.

5 వ పంచవర్ష ప్రణాళికలో ఈ నూతన విద్యావ్యవస్థను దేశమంతటా ప్రవేశపెట్టాలంటే దాదాపు రు 80 కోట్లు అవసరమవుతుందని కమిటీ అధ్యక్షులు శ్రీ పి. డి. జక్లా నిన్న చెప్పారు.

జిల్లా ట్రెజరీలో రు. 63 లక్షలు మోసం

కోడికొండ, నవంబరు 4

ఈ రోజు యిక్కడి జిల్లా ట్రెజరీలో మోసం బిల్లులు చూపించి రు. 63 లక్షలు పట్టుకెళ్ళారు.

చెవయార్‌కు చెందిన అసిస్టెంట్ ఎక్యుకేషనల్ ఆఫీసర్ పేరుతో మోసం బిల్లులు చూపించి డబ్బు తీసుకెళ్ళారు.

పోలీసులు కేసుపై దర్యాప్తు ప్రారంభించారు. ఇప్పటివరకు ఎవ్వరినీ అరెస్టు చేయలేదు.

పై అధికారి నుండి జిల్లా ట్రెజరీకి నిజమైన బిల్లు రాగా అసలు విషయం బయటపడింది ట్రెజరీ సూపరింటెండు పోలీసులకు రిపోర్టు ఇచ్చారు.

కర్నూలు జిల్లాలో 30 వేల టన్నుల ధాన్య సేకరణ

కర్నూలు, నవంబర్ 3

కర్నూలుజిల్లాలో ఖరీఫ్ ధాన్యం సేకరణ లక్ష్యం 30 వేల టన్నులుగా నిర్ణయించినట్లు జిల్లాకలెక్టరు శ్రీ టి. ఎన్.-ఆర్.రావు తెలిపారు.

మిల్లర్ల నుండి, ఉత్పత్తిదార్ల నుండి ధాన్యసేకరణ జరుగుతుందని, మిల్లరు 50 శాతంలేవీ, రైతులు తమ తూము పరిమితికి బట్టి క్రమానుగతలేవీ చెల్లించాల్సి వుంటుందని ఆయన తెలిపారు.

భూగర్భ జలనిధుల కనిపెట్టే సాధనం

న్యూఢిల్లీ, నవంబరు 4

భూగర్భ జల నిధులను కనిపెట్టే ఒక కొత్త సాధనాన్ని హైదరాబాద్‌లోని భూతాత్విక పరిశోధన సంస్థ శాస్త్రజ్ఞులు కనుగొన్నారు

డి. సి. రెసిస్టివిటీ మీటర్ అనే దీని ద్వారా భూమి అట్టడుగు పొరల్లో విద్యుత్ స్వభావాన్నిబట్టి, భూగర్భ జల నిధులను కనిపెట్టడం సాధ్యమవుతుంది.

ఈ సాధనాన్ని చాలా సులభంగా ఉపయోగించి భూమిలో నీరు వున్న పొరలను కనుగొనవచ్చును.

బెల్లంపల్లిలో అరవ నాటక కళాపరిషత్

బెల్లంపల్లి, నవంబరు 2

బెల్లంపల్లిలో కోర్ట్‌సైన్స్ ఆర్ట్స్ అకాడమి వారిచే తెలంగాణా ప్రాంతపు బొల్లా హిళ, పారిజాతమిక నాటక సమాజములను ప్రోత్సహించుటకై 1974 వ సంవత్సరం జనవరి 14 వ తారీఖు నుండి నాటక నాటిక, ఏకపాత్రాభినయం పోటీలు జరుపబడును. దరఖాస్తులు 1973 డిసెంబరు 1 వ తారీఖులోగా చేరవలెను దరఖాస్తులకు యితర వివరములకు పెద్దపల్లి కోర్ట్‌సైన్స్ ఆర్ట్ అకాడమి బెల్లంపల్లికి వ్రాయవలెను.

సభలు- సమావేశాలు

స్థానిక లెనిన్ కల్చరల్ యూనిట్ ఆధ్వర్యాన మంగళగిరి రావూరి రామకోటయ్యగారి పొగాకు కంపెనీలో నవంబరు 7 వ తేదీ సాయంత్రం 6 గంటలకు 16 వ అక్టోబరు విప్లవ దినోత్సవం జరుగుతుంది ఈ సందర్భంగా జరిగే సభలో శ్రీయుతులు కె శేషయ్య (రాజకీయరాష్ట్ర అధ్యాపకులు, లయోలా కళాశాల, విజయవాడ) కె. శ్రీనివాసమూర్తి (అడ్వకేట్, విజయవాడ), కె.జోత్స్న (అడ్వకేట్, విజయవాడ), బి భాగవతాయణ (హెడ్మాస్టర్, పి. కె. హైస్కూలు మంగళగిరి), కె. హనుమంతరావు, కె.యల్ నరసింహారావు (వక్తలు) ప్రసంగిస్తారు. యూనిట్ నిర్వహిస్తున్న "సమత" వ్రాత పత్రిక ఆవిష్కరించబడుతుంది

ఇజ్రాయిల్‌కు అమెరికా అధునాతనబాంబులు

న్యూఢిల్లీ, నవంబరు 4

దూరప్రాంతంలోవుండి కంట్రోలు చేయగలిగిన బాంబులను ఇజ్రాయిల్‌కు అమెరికా సరఫరా చేస్తున్నదని ప్రెంచి సైనిక పత్రిక "డిఫెన్స్ నేషనల్" తెలిపింది.

ఈ బాంబులు ఎటువంటి మిస్సైల్ పేల్చులో నైనా కొట్టుకొని పోగలవట.

ఇజ్రాయిల్‌కు మారణాయుధాల్ని అందచేయడంవల్ల పశ్చిమాసియాలో యుద్ధపరిస్థితి మారుతుందని పత్రిక వ్యాఖ్యానించింది.

ఈ బాంబును 1972 మే 12 వ తేదీన హనోయిలోని బ్రిడ్జిని కూల్చడానికి మొదట ఉపయోగించారు. ఎర్రనదిపైగల యీబ్రిడ్జికి సోవియట్ మిస్సైల్ రక్షణవుందని పత్రిక తెలిపింది.

ఈ బాంబును శబ్ద, వెలుగు తరంగాల ద్వారా దూరంగా వుండి కంట్రోల్ చేయవచ్చును.

దాదాపు 200 ఇజ్రాయిల్ విమానాలను కూల్చివేసిన సోవియట్ మిస్సైల్‌ను ఎదుర్కొనే ఉద్దేశంతోనే యీ బాంబులను అమెరికా సరఫరా చేస్తున్నదని పత్రిక పేర్కొన్నది.

ఈ బాంబులో నాలుగు రకాలున్నాయనీ, వాటన్నిటి పైన పరీక్షలు జరిగాయని పత్రిక తెలిపింది.

అమెరికాలో త్వరలో బ్లాక్‌అౌట్లు, బ్రౌన్‌అౌట్లు

వాషింగ్టన్, నవంబర్ 4

అమెరికాలో ఈ చలికాలంలో ఇంధన కొరతవల్ల కొన్ని పరిస్థితులో విద్యుత్ బ్లాక్‌అౌట్లు లేదా బ్రౌన్‌అౌట్లు పాటించాల్సివస్తుందని వైట్‌హౌస్ విద్యుత్‌శాఖాధికారి జాన్‌లిండ్ అంటున్నారు.

"అరబ్‌ల బహిష్కరణ ఇంకా కొనసాగితే, విద్యుత్ వినియోగాన్ని పరుచుకోవలసి అమెరికాప్రజలు చర్యలు తీసుకోకపోతే, అప్పుడు ప్రత్యక్ష చర్యలవసరమవుతాయి." అని లిండ్ చెప్పాడు.

రవికళామందిర్ వారి
మాయదారిమల్లిగాడు
(కలర్)
రేడియో సంక్షిప్తశబ్ద చిత్రక కార్యక్రమం 6-11-73 మరియు 7-11-73 మధ్యాహ్నం గం॥ 3-45 ని॥ లకు రేడియో సిలోన్‌లో వినండి

శ్రీగౌతమ పిక్చర్స్
వాసవదత్త



మీ పంటలను కీటకములు నాశనం చేయకుండా అరికట్టుటకు
రోగోర్ మరియు హెలియోటాక్స్

భారత క్షయవ్యాధి నివారణ సంఘం న్యూఢిల్లీ

24 వ టి. బి. సీల్ అమ్మకాల కార్యక్రమం

ప్రతి క్షయరోగి చికిత్సకొరకు ఆస్పత్రిలో చేరవలసిన పనిలేదు. ఇంటివద్ద పొందే చికిత్స ఆస్పత్రిలో లభించే దానివలెనే అంటే గుణమిచ్చేదిగాను, సమర్థవంతంగాను వుంటుంది. మరీ తీవ్రంగా రోగగ్రస్తులైనవారు, తమకో యిల్లంటూ లేనివారు క్షయచికిత్స అవసరమైన కొద్ది మంది రోగులు మాత్రమే ఆస్పత్రికి వెళ్ళవలసి వుంటుంది. చికిత్స విషయమై యివ్వబడిన సలహాలను రోగి సరిగా పాటిస్తే వారి నివారణ తప్పనిసరిగా సాధ్యం. చెప్పినట్లు క్రమంగా మందులు వాడే రోగులవల్ల వారికే కాక వారి కుటుంబానికి, పొరుగువారికి స్నేహితులకు ఏ ప్రమాదం జరగదు.



క్షయవ్యాధికి సంబంధించి సమాచారం కొరకు మీరాష్ట్ర క్షయవ్యాధి నివారణ సంఘం వారిని సంప్రదించండి.

టి. బి. సీళ్ళను కొని, మీ రాష్ట్ర క్షయ వ్యాధి నివారణసంఘ నిధులు పెరగడానికి సాయపడండి.

ఒక టి. బి. సీల్ వెల 10 పైసలు మాత్రమే.

ఆంధ్రప్రదేశ్ క్షయవ్యాధి నివారణసంఘం, బర్కత్‌పురా, హైదరాబాద్, జిల్లాసంఘాలు, క్షయఆస్పత్రులు, చికిత్సాలయాలు వగైరా స్థలాల్లో సీళ్ళు దొరుకును.

స్థల దాతలు: విశాలాంధ్ర.

నిరుడుకొన్న ధాన్యానికి కొత్త ఓచర్లు సృష్టి

ప్రభుత్వానికి డబ్బు ఎగవేయడానికి మిల్లర్ల చర్య

నర్సాపురం, నవంబరు 3

పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపురం మిల్లర్లు రైతులవద్దకు వెళ్ళి ఏమీ స్వాయత్తంగా పోగవున్న ఓచర్లపై సంతకాలు చేకరణను చురుకుగా ప్రారంభించినట్లు తెలుస్తున్నది. సంతకాలు ఎందుకు? అని అడిగిన రైతులకు నిరుడు మీ వద్దకొన్న ధాన్యానికి ఓచర్లు అభిప్రాయలేదుకాబట్టి సంతకం చేయాలి అని మిల్లర్లు అంటున్నారు.

రైతులు కామ ధాన్యం అమ్మిన తేదీ వగైరాలు ఓచర్లులో వ్రాస్తే సంతకం చేస్తాం అని అంటే అవని మేము పూర్తి చేసుకుంటామని మిల్లర్లు అంటున్నట్లు తెలియవచ్చింది.

నిరుడు తక్కువరేట్లకు ధాన్యంకొని విల్వచేసుకొని ప్రభుత్వానికి శేషంగా దాచిన దొంగ విల్వలను నవంబరు 1వ తేదీ తర్వాత కొన్నట్లుగా ప్రభుత్వానికి చూపించాలనికి ఈ ఎత్తు వేస్తున్నట్లు తెలియవచ్చింది

నిరుడుకొన్న ధాన్యం విల్వలు నవంబరు 1వ తేదీ దాటిన తర్వాతకూడా మిల్లర్లవద్ద వుంటే అట్టి విల్వ ధాన్యానికి ప్రభుత్వం ఇచ్చిన పెంచిన ధర ప్రకారం నడిచిన హెచ్చు రేటును ప్రభుత్వానికి మిల్లర్లు ముదర యివ్వవలసివుంటుందని, ప్రభుత్వం ఉత్త్యుత్తరాలు చేసినట్లు చెప్పబడుతున్నది.

ఆ విధంగా ప్రభుత్వానికి తిరిగి చెల్లించవలసి వచ్చే దనాన్ని ఎగవేయుటకు మిల్లర్లు ఈ ఎత్తువేశారు.

మిల్లర్లవద్దవుండే ధాన్యంలో పాతదేదో కొత్తదేదో యిచ్చే వస్తేయవచ్చు. మిల్లర్లతో ప్రభుత్వాధికార్లు కూడా కలిసికట్టుగా తప్పు, అటువంటిమోసం చేయలేరని ఎల్లరూభావిస్తున్నారు. (వి. వి.)

మెట్ట వ్యవసాయంలో సాంకేతిక పద్ధతులు

సుదర్శన